నిర్భయవార్త
తెలుగు దినపత్రిక
NIRBHAYA VARTHA
Digital Editions
www.nirbhayavaartha.in
https://nirbhayavaartha.in

# నిర్భయవార్త
తెలుగు దినపత్రిక
NIRBHAYA VARTHA TELUGU DAILY





సంపుటి : 13 సంచిక : 130 రంగారెడ్డి | బుధవారం 09 సెప్టెంబర్ 2026 | ఎడిటర్ : బవనారి రవికుమార్ | 09-09-2026 | September | పేజీలు : 8 | వెల : రూ॥ 1-00

Circulated To:Hyderabad-Rangareddy-Nizamabad-Warangal-Mulugu-Yadadri-Nalgonda-Karimnagar-Khammam-Medak-Sangareddy-Siddipet-Medchal-Jagityal-Vemulawada

# స్పీకర్‌కు రేవంత్, భట్టి పరామర్శ

- నిన్నటి పరిణామాలపై విచారం..
- ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా





నిర్భయవార్త ప్రతినిధి : అసెంబ్లీ ఆవరణలో సోమవారం చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మంగళవారం శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ ను పరామర్శించారు. స్పీకర్ ఛాంబర్‌కు వెళ్లిన వారు జరిగిన ఘటనలపై విచారం వ్యక్తం చేశారు. సోమవారం సభా ఆవరణలో బీఆర్ఎస్ నాయకులు అధికారులపై దాడులకు పాల్పడ్డారని, మహిళా అధికారులతో అనుచితంగా వ్యవహరించారని కాంగ్రెస్ వర్గాలు ఆరోపించాయి. స్పీకర్‌పై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని పేర్కొన్నాయి. ఈ ఘటనలకు సంబంధించిన దృశ్యాలను చూసి సీఎం ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిపాయి. శాసన సభ వంటి ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలకమైన ప్రాంగణంలో ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం బాధాకరమని సీఎం పేర్కొన్నట్లు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి. స్పీకర్‌ను ఓదార్చిన రేవంత్‌రెడ్డి.. ఈ విషయంలో ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఘటనలకు బాధ్యులైన వారిపై నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపాయి. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కూడా స్పీకర్‌ను పరామర్శించి, జరిగిన పరిణామాలపై విచారం వ్యక్తం చేశారు.

## బాధ్యతగా ప్రజాసేవ చేస్తా



హైదరాబాద్: నిర్భయవార్త ప్రతినిధి : రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్‌పర్సన్‌గా గద్వాల్ విజయలక్ష్మి సోమవారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో పదవీ బాధ్యతలను స్వీకరించారు. అనంతరం ఆమె సీఎం ప్రజావాణి హాల్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉమ్మడి ఏపీలో, తెలంగాణలో ఇప్పటి వరకు రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్‌పర్సన్ పదవిని మహిళకు ఇవ్వలేదని చెప్పారు. తొలిసారిగా మహిళకు బాధ్యత అప్పగించడం చారిత్రాత్మక నిర్ణయమని అన్నారు. ఇది రాష్ట్రంలోని మహిళలకు, ముఖ్యంగా బీసీ మహిళలకు లభించిన గుర్తింపు అని చెప్పారు. పరిపాలనలో నిర్ణయాలు తీసుకునే స్థాయిలోనూ మహిళలకు మరిన్ని అవకాశాలు రావాలనే బలమైన సందేశాన్ని ఈ నియామకం ఇస్తోందన్నారు. మూడు కీలకమైన పదవుల్లో బీసీ మహిళలకు అవకాశం కల్పించడం మహిళా సాధికారతకు, సామాజిక న్యాయానికి కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనమని అన్నారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని చెప్పారు. తెలంగాణ సమగ్రాభివృద్ధికి, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ పదవిని గౌరవంగా కాకుండా బాధ్యతగా భావించి ప్రజలకు అంకితభావంతో సేవ చేస్తానని ప్రకటించారు.





# అసెంబ్లీలో స్పీకర్ ఆవేదన

## బీఆర్ఎస్‌పై మంత్రుల ఆగ్రహం

- తాతా మధుపై చర్యలకు కాంగ్రెస్ ఎమ్మెల్యే పట్టు
- సస్పెన్షన్ కోరుతూ తీర్మానం చేయాలని నిర్ణయం

తెలంగాణ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సభలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సభలో చోటుచేసుకున్న పరిణామాలపై స్పీకర్ గడ్డం ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేయగా.. బీఆర్ఎస్ సభ్యుల తీరుపై మంత్రులు, అధికార పార్టీ ఎమ్మెల్యేలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సభా కార్యక్రమాలు సజావుగా సాగాల్సిన సమయంలో చోటుచేసుకున్న పరిణామాలు తనను తీవ్రంగా కలచివేశాయని స్పీకర్ పేర్కొన్నారు. శాసనసభ గౌరవం, ప్రజాస్వా మ్య విలువలను కాపాడాల్సిన బాధ్యత సభ్యులందరిపైనా ఉందని స్పష్టం చేసినట్లు సమాచారం. వ్యక్తిగత దూషణలు, అనుచిత వ్యాఖ్యలు, సభా మర్యాదలకు విరుద్ధంగా వ్యవహరించడం సరికాదని ఆయన అభిప్రాయపడ్డారు.

హైదరాబాద్, నిర్భయవార్త ప్రతినిధి :

### హరీశ్ రావు సారీ చెబుతారని అనుకున్నా.. స్పీకర్

శాసనసభను తాను ఎల్లప్పుడూ అత్యంత ప్రజాస్వామ్యయుతంగా నడిపించానని, అయితే శాసనసభాపతి స్థానాన్ని అవమానించిన ఘటనపై సభలో మాట్లాడిన మాజీ మంత్రి హరీష్‌రావు క్షమాపణ చెబుతారని భావిస్తే, ఆయన అసలు విషయాన్ని పక్కదారి పట్టించేలా (డైవర్షన్) మాట్లాడారని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎన్నడూ ఇలాంటి పరిస్థితులను చూడలేదని, ఈ ఘటనతో రాష్ట్రమంతా అట్టుడుకుతోందని పేర్కొన్నారు. గతంలో కేసీఆర్ వ్యవహరించినట్లుగా తాము నియంతృత్వంగా వ్యవహరించలేదని, విపక్ష సభ్యులపై వెంటనే అనర్హత వేటు కూడా వేయలేదని గుర్తుచేశారు. బీఆర్ఎస్ మహిళా సభ్యులపై జరిగిన ఘటన ఆరోపణలను కూడా నిశితంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అయితే అసెంబ్లీ వద్ద కేటీఆర్, పాడి కౌశిక్ రెడ్డి, నవీన్ రెడ్డిలు పోలీసులపై భౌతిక దాడికి దిగినట్లు స్పష్టంగా కనిపించిందని తెలిపారు. తమ ప్రభుత్వం కొత్తగా ఎలాంటి ఆంక్షలు విధించలేదని, 2014లో కేసీఆర్ హయాంలో రూపొందించిన అసెంబ్లీ నిబంధనలనే తాము అమలు చేస్తున్నామని, టీషర్టులపై నినాదాలు ఉండటం వల్లే వాటిని సభలోకి అనుమతించలేదని స్పీకర్ స్పష్టం చేశారు.

### బీఆర్ఎస్ తీరుపై మంత్రుల ఆగ్రహం

స్పీకర్ పట్ల బీఆర్ఎస్ నేతలు వ్యవహరించిన తీరుపై మంత్రులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. సభాపతిని అవమానించేలా వ్యవహరించడం శాసనసభ గౌరవాన్ని దెబ్బతీయడమేనని మండిపడ్డారు. రాజకీయ విభేదాలు ఉన్నప్పటికీ సభా మర్యాదలను పాటించాలని సూచించారు.

### 'వీళ్లకు తల్లులు లేరా?'.. బీఆర్ఎస్ నేతల తీరుపై మంత్రి సీతక్క ఫైర్

స్పీకర్‌ను దూషించిన వారిని సభ నుంచి బహిష్కరించాలని మంత్రి సీతక్క శాసన మండలిలో డిమాండ్ చేశారు. మంగళవారం శాసన మండలి సమావేశాల్లో ఆమె మాట్లాడారు. మహిళా పోలీసులపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అసభ్యంగా చేతులు వేసి నెట్టి వేశారని మండిపడ్డారు. మహిళా కమిషన్ లో ఫిర్యాదు చేస్తామని తెలిపారు. మహిళా ఎమ్మెల్యేలపై పోలీసులు దురుసుగా వ్యవహరిస్తే.. విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. గిరిజన, దళిత వ్యతిరేక నైజం మీది బీఆర్ఎస్‌దని మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీ, అణగారిన వర్గాలు ఎదిగితే ఓర్చుకోలేని భూస్వామ్య విధానం బీఆర్ఎస్‌దన్నారు. మహిళా ఎమ్మెల్యేలను ముందు పెట్టి రాజకీయం ఎందుకు చేస్తున్నారని విమర్శించా రు. మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసులు అనుచితంగా ప్రవర్తిస్తే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కాగా, సభలో మెజార్టీ కాంగ్రెస్ సభ్యులు మాట్లాడుతూ, స్పీకర్ పై అనుచితంగా మాట్లాడిన తాతా మధు ఎమ్మెల్సీ పదవి నుంచి తప్పించాలని కోరారు. ఈమేరకు అసెంబ్లీలో తీర్మానం చేసి మండలి చైర్మన్ కు పంపాలని ప్రతిపాదించారు. దీనిపై స్పీకర్ మాట్లాడుతూ, న్యాయకోవిదులతో మాట్లాడి నిర్ణయం తీసుకుందామని అన్నారు.

నిర్భయవార్త

సంపాదకీయం

బుధవారం 09 సెప్టెంబర్ 2026

# పింఛన్ పరేషాన్

కొత్త సామాజిక పింఛన్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం దరఖాస్తులు ఆహ్వానించడంతో ఎప్పుడెప్పుడని రెండు సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న లక్షల మంది అభాగ్యుల్లో ఆశలు చిగురించాయి. ఇదే సమయంలో కొత్త పింఛన్ల మంజూరుకు ప్రభుత్వం పెట్టిన నిబంధనలు వారిని కలవరపెడుతున్నాయి. అవన్నీ దాటుకొని పింఛన్‌కు అర్హత లభిస్తుందా లేదా అన్న ఆందోళనలు ఆశావహులను చుట్టుముట్టాయి. ఏ ఆధారం లేని సమాజంలోని కొన్ని తరగతులు కనీస జీవనం సాగించేందుకు ప్రభుత్వాలు పెన్షన్లను అందిస్తున్నాయి. ధరలతో పోల్చుకుంటే సర్కార్ ఇచ్చే పింఛన్ సొమ్ము నామమాత్రమే అయినా, ఆ కొద్ది ఆసరా కోసం పరితపించే వారు లక్షల్లో ఉన్నారు. ఎన్నికల్లో టిడిపి కూటమి తన మేనిఫెస్టోలో పింఛన్ సొమ్ము పెంచుతామని, అర్హులైన వారందరికీ ఇతోధికంగా పింఛన్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చింది. ప్రభుత్వం రాగానే వృద్ధాప్య, వితంతు, ఒంటరి మహిళలకు నెలకు రూ. 3 వేల నుంచి రూ. 4 వేలు చేసింది. వికలాంగులకు, క్యాన్సర్, డయాలసిస్, ఇత్యాది తీవ్ర అనారోగ్య బాధితులకు సైతం పింఛన్ మొత్తాన్ని పెంచింది. పింఛన్ పెంపు లబ్ధిదారుల్లో సంతోషం కలిగించింది. కాగా కూటమి ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకొని మూడవ ఏట ప్రవేశించినా ఒక్కటంటే ఒక్క కొత్త పింఛన్ మంజూరుకు నోచుకోలేదు. కుటుంబంలో భర్త చనిపోతే అర్హత ఉంటే భార్యలకు వృద్ధాప్య పింఛన్లు, అవీ స్వల్ప సంఖ్యలోనే మంజూరు చేశారు. కొత్తగా పింఛన్ కోసం లక్షల సంఖ్యలో ఎదురు చూస్తుండగా ప్రభుత్వం ఆవైపు కన్నెత్తి చూడకపోవడంతో ఆశావహుల్లో అసహనం, అసంతృప్తి గూడుకట్టుకుంటోంది. కూటమి పాలనలో నగదు బదిలీ పథకాలు ఆగిపోవడం, పెరుగుతున్న ధరలతో పేద కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఈ పరిస్థితుల్లో నిబంధనల పేరుతో పింఛన్లను అడ్డుకుంటే ప్రజల ఆగ్రహానికి గురవుతారని పాలకులు గుర్తించాలి.కూటమి సర్కార్ వచ్చే నాటికి రాష్ట్రంలో పింఛన్లన్నీ కలుపుకొని 66 లక్షలకుపైన ఉండగా ఈ రెండేళ్లల్లో ఐదారు లక్షల వరకు తొలగించారు. కూడికలు తీసివేతలు పోను ఈ సెప్టెంబర్‌లో ప్రభుత్వం పంపిణీ చేసింది 59 లక్షలేనని ఒక లెక్క. ప్రభుత్వం ఆ సర్వే ఈ సర్వే అనడంతో ఇప్పటికే పెన్షన్లు పొందుతున్న వారిలో భయాలు కలిగిస్తున్నాయి. ఊహించినట్లుగానే లక్షల్లో పింఛన్లు రద్దయ్యాయి. సదరం ధృవీకరణ పేరిట వికలాంగులను పెట్టిన క్షోభ అంతా ఇంతా కాదు. కొత్తవి మాటేమో, ఉన్నవారివి పోతాయని పెద్ద అలజడి లేచింది. ఈ ప్రభుత్వం వచ్చాక 60 సంవత్సరాలు నిండి వృద్ధాప్య పింఛన్ కోసం అర్జీలు పెట్టుకొని ఎదురు చూస్తున్నవారు లక్షల్లో ఉన్నారు. కాగా ఇప్పుడూ ప్రభుత్వం సజావుగా కొత్త పింఛన్లు మంజూరు చేస్తుందన్న గ్యారంటీ లేదని గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) జారీ చేసిన ఉత్తర్వులతో అనుమానించాల్సి వస్తుంది. గతంలో అర్జీలు ఆన్‌లైన్ పోర్టల్‌లో పెట్టుకునేందుకు అవకాశం ఉండగా కూటమి ప్రభుత్వం పోర్టల్‌ను లాక్ చేసింది. అర్జీదారులు ఇ-కెవైసి సహా అన్ని ధృవ ప్రతాలతో కేవలం ఏడు రోజుల్లో స్వర్ణ గ్రామ, వార్డు సచివాలయాలకెళ్లి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ఇప్పటి వరకు గ్రామ సభల్లో, లేదంటే గ్రామ, వార్డు సచివాలయాల్లో చేసుకున్న అర్జీలను పరిశీలించి పింఛన్ మంజూరు చేసే అధికారం ఎంపిడిఒ లకు, మున్సిపల్ కమిషర్లకు ఉండేది. ఇప్పుడు ప్రతి పింఛనూ రాష్ట్ర స్థాయిలో మంజూరవుతుందన్నారు. అర్హత సాధించిన వాటినీ కొన్ని దశల్లో పంపిణీ చేస్తామన్నారు. అవి కూడా బడ్జెట్, నిధుల లభ్యత ఆధారంగా చెల్లిస్తారు. ప్రస్తుతం అర్జీలేనని, పింఛన్ ఇవ్వడానికి సమయం పడుతుందని అర్థమవుతుంది. ఈ హడావిడి చూస్తుంటే, త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికల స్టంట్‌గా అనిపిస్తుంది. ప్రభుత్వం చేసిన ఐవిఆర్ఎస్, సహా పలు అధ్యయనాలు, సర్వేలలో కొత్త పింఛన్లను ఆశిస్తున్న వారిలో అసంతృప్తి పెద్ద స్థాయిలో ఉందని గుర్తించినట్లు బయటికొచ్చింది. ప్రస్తుత అర్జీల ప్రహసనం ఆయా తరగతుల్లో అసంతృప్తిని చల్లార్చే ఎత్తుగడగా కనిపిస్తుంది. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలకు 50 ఏళ్లకే రూ. 4 వేల పింఛన్ ఇస్తామని టిడిపి కూటమి ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొనగా ఆ ఊసే లేదు. సామాజిక భద్రత పింఛన్ కేంద్ర ప్రభుత్వం రూ. 200 నుంచి రూ. 500 ఇస్తోంది. అవీ పరిమిత సంఖ్యలోనే. కొన్నేళ్లుగా ఇంతే. పెంపు కోసం కూటమి ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి చేయాలి. పింఛన్లనేవి భిక్ష కాదు. సమాజంలో ఏ దిక్కు లేని వారు గౌరవప్రదంగా జీవించేందుకు ప్రభుత్వం కల్పించే కనీస ఆర్థిక భద్రత. ఇది ప్రభుత్వాల బాధ్యత. ఎన్నికల స్టంట్‌గా మారిస్తే ప్రజలు ఊరుకోరు.

# సైద్ధాంతిక ‘చేతివాటం’



వలస పాలనా కాలంలో సామ్రాజ్యవాద దేశాలు తమ వలసలను కొల్లగొట్టడమే గాక వాటిని స్వతంత్ర ఆర్థిక శక్తిగా ఎదగనివ్వకుండా అడ్డుపడ్డాయి. వందల సంవత్సరాల వలస దోపిడీ ఫలితంగా మూడవ ప్రపంచ దేశాలు వెనుకబడిపోయాయి. వలస పాలనాదశ అంతమైన తర్వాత కొత్తగా విముక్తి పొందిన మూడవ ప్రపంచ దేశాలు తమ గత కాలపు దుస్థితి నుండి బైట పడేందుకు అవసరమైన అభివృద్ధి విధానాలను చేపట్టాయి. అందుకోసం అవి దిగుమతులపై ఆధారపడనవసరం లేని స్వతంత్ర పారిశ్రామిక విధానాన్ని అభివృద్ధి చేయడానికి పూనుకున్నాయి. వలస పాలనా కాలంలో ఆధిపత్యం చెలాయించిన దేశాలకు ఈ విధానాలు రుచించలేదు కాని అవి ఆనాటి పరిస్థితుల్లో ఏమీ చేయలేక మిన్నకుండిపోయాయి. వియత్నాం యుద్ధంలో అమెరికన్ సామ్రాజ్యవాదం చావుదెబ్బ తినడమేగాక మూడవ ప్రపంచ దేశాల అభివృద్ధికి శత్రువుగా వ్యవహరిస్తోందన్న అప్రతిష్ట మూటగట్టుకుంది. వియత్నాం భంగపాటు అనంతర సంక్షోభస్థితి నుండి బైటపడేందుకు అమెరికా కొన్ని ఆసియా దేశాలలో పరిశ్రమలను నెలకొల్పింది. తన దేశంలో అంతవరకూ జరుగుతూ వచ్చిన ఉత్పత్తిని ఆ దేశాలకు బదలాయించింది. ఆసియా దేశాల్లో వేతనాల స్థాయి చాలా తక్కువగా ఉండడం సామ్రాజ్యవాద దేశాలకు లాభసాటిగా పరిణమించింది. దాంతో తూర్పు ఆసియా దేశాలకు సంపన్న దేశాల నుండి పరిశ్రమలను తరలించడం ఒక వ్యూహంగా మారింది. ఆ తూర్పు ఆసియా దేశాలలో జిడిపి వృద్ధి వేగంగా జరిగింది. ఆ దేశాలన్నీ చిన్న చిన్న దేశాలు. సంపన్న దేశాల నుండి తరలివచ్చిన పరిశ్రమలతో అక్కడ ఉన్న స్థానిక కార్మికులలో అత్యధికులకు ఉపాధి లభించింది.తూర్పు ఆసియా దేశాల పరిణామాలను సాకుగా చూపించి సంపన్న పెట్టుబడిదారీ దేశాలు మూడవ ప్రపంచ దేశాలు అనుసరించే అభివృద్ధి వ్యూహాల మీద దాడి మొదలైంది. తూర్పు ఆసియా దేశాలు అనుసరించిన నమూనానే అన్ని మూడవ ప్రపంచ దేశాలూ అమలు చేయాలంటూ పాట మొదలైంది. దేశీయ అవసరాలను తామే ఉత్పత్తి చేసి స్వావలంబన సాధించాలన్న మూడవ ప్రపంచ దేశాల వ్యూహాన్ని విడనాడి ‘ఎగుమతులను పెంచే దిశగా’ కొత్త వ్యూహాన్ని అనుసరించాలని బోధించడం ప్రారంభమైంది. ప్రపంచ మార్కెట్ లోకి ఎగుమతులు చేయడానికి వీలుగా సరుకుల, పెట్టుబడుల సంచారం మీద దేశాలు ఎటువంటి నియంత్రణా అమలు చేయకూడదని, సరుకుల ధరల విషయంలో ప్రభుత్వాలు జోక్యం చేసుకోరాదని ఉపదేశాలు మొదలయ్యాయి. ఆ తర్వాత కాలంలో సామ్రాజ్యవాదం అమలు చేసిన నయా ఉదారవాద వ్యూహానికి కావలసిన సైద్ధాంతిక సమర్థన ఈ విధంగా రూపొందింది. ఒఇసిడి అనేది సంపన్న దేశాల కూటమి. ఆ కూటమి సభ్యదేశాల కోసం 1970 లో ఒక అధ్యయనం చేపట్టారు. ఏడు సంపుటాలుగా వెలువడిన ఆ అధ్యయనంలో మొదటి సంపుటంలో స్థూల నిర్ధారణలను పేర్కొన్నారు. దానిని ఐఎండి లిటిల్, టిబర్ స్కిటోవ్‌స్కీ, ఎం.ఎఫ్‌జి.స్కాట్ అనేవారు రచించారు. తక్కిన ఆరు సంపుటాల్లో ఆ యా దేశాల ప్రత్యేక అధ్యయనాల వివరాలను పేర్కొన్నారు.అలా ప్రత్యేక అధ్యయనం చేసిన దేశాల్లో ఇండియా కూడా ఉంది. ఆ అధ్యయనం లో ఇక్కడ అనుసరించిన నెహ్రూ-మహల్‌నోబిస్ అభివృద్ధి వ్యూహాన్ని లక్ష్యంగా చేసుకున్నారు. భారతదేశంలో భారీ పరిశ్రమలను, యంత్ర సామగ్రి తయారీ పరిశ్రమలను నిర్మించాలన్నది నెహ్రూ-మహల్‌నోబిస్ వ్యూహం. ఈ అధ్యయనం దానిపైనే ఎక్కుపెట్టింది. మన దేశంలోని వామపక్షాలు కూడా ఈ వ్యూహాన్ని విమర్శించాయి. కాని ఆ విమర్శ పూర్తిగా విభిన్నమైన ప్రాతిపదికమీద సాగింది. ప్రభుత్వం భూసంస్కరణలను చేపట్టడం లేదని, దాని ఫలితంగా వ్యవసాయరంగ వృద్ధిరేటు, మరీ ముఖ్యంగా ఆహారధాన్యాల ఉత్పత్తి వృద్ధి రేటు బాగా తక్కువగా ఉందని, రెండవ పంచవర్ష ప్రణాళికా కాలంలో దేశం ఎదుర్కొన్న ద్రవ్యోల్బణానికి ఇది దోహదం చేసిందని వామపక్షాలు అప్పట్లో విమర్శించాయి.కాని ఒఇసిడి విమర్శ వేరు. అది భూసంస్కరణలు చేపట్టాలని అనలేదు సరికదా అసలు భూ సమస్య విషయంలో పూర్తిగా మౌనంగా ఉంది. దాని విమర్శ యావత్తూ వలస పాలనా కాలం నాటి అంతర్జాతీయ పారిశ్రామిక ఏర్పాటు నుంచి విడగొట్టుకోడానికి ఇండియా చేస్తున్న ప్రయత్నం మీదనే కేంద్రీకరించబడింది. ఒఇసిడి ముందుకు తెచ్చిన ఈ వాదనను వామపక్షాలు బాగా విమర్శించాయి. ఆ వాదన కేవలం సామ్రాజ్యవాదుల ఆదేశాల మేరకే చేస్తున్నారని తూర్పారబట్టాయి. వామపక్షాల విమర్శ ఈ విధంగా ఉంది... మూడవ ప్రపంచ దేశాలలో జరుగుతోన్న ఉత్పత్తిలో, ముఖ్యంగా చేస్తున్న ఎగుమతులలో ఎక్కువ భాగం ముడి సరుకులే, అవి కూడా వ్యవసాయ ఉత్పత్తులే ఉంటున్నాయి. ప్రపంచ మార్కెట్లో వీటి డిమాండ్‌లో పెరుగుదల పెద్దగా లేదు. ఇదే విధానాన్ని కొనసాగించడం వలన అభివృద్ధి వేగం పెరిగేది ఏమీ ఉండదు. కనుక ప్రభుత్వం చైతన్యవంతంగా జోక్యం చేసుకుని ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందడానికి అవసరమైన అభివృద్ధి వ్యూహాన్ని చేపట్టాలి. అయితే, ఆ వ్యూహం విజ్ఞతతో కూడినదిగా, న్యాయబద్ధంగా ఉండాలి. వివిధ రంగాల మధ్య సమతూకాన్ని పాటించేదిగా ఉండాలి. అప్పుడే ద్రవ్యోల్బణం వంటివి తలెత్తకుండా ఉండగలదు. అప్పుడే శ్రామిక ప్రజానీకపు కడగండ్లు మరింత పెరగకుండా ఉంటాయి. ఇది జరగాలంటే భూసంస్కరణలు చేపట్టడం అత్యంత అవసరం. అప్పుడే వ్యవసాయ రంగంలో వృద్ధి వేగం పుంజుకుంటుంది.ఈ వాదనను ఒఇసిడి సవాలు చేసింది. మూడవ ప్రపంచ దేశాలు ప్రధానంగా ఎగుమతి చేసే ముడిసరుకులకు ప్రపంచ మార్కెట్లో తగినంత డిమాండ్ లేదన్న వాదనను తప్పుబట్టింది. ఏ మూడో ప్రపంచ దేశమైనా ఏ కాలంలోనైనా ఏ సరుకునైనా ఎంత కావాలంటే అంతమేరకు అమ్ముకోగలిగినంత ప్రపంచ మార్కెట్ ఉంది అని ప్రకటించింది. ఏ ప్రభుత్వమైనా ఎటువంటి ప్రాజెక్టును ఎంచుకోవాలి అన్న విషయం మీద ఒఇసిడి అధ్యయన గ్రంథ రచయితలు ఒక ప్రాతిపదికను ముందుకు తెచ్చారు. ప్రపంచ మార్కెట్లో అత్యధిక రేటును పొందగలిగే ఉత్పత్తులను తయారు చేసే ప్రాజెక్టును ప్రధానంగా ఎంచుకోవాలని సూత్రీకరించారు. ప్రపంచ మార్కెట్లో ఎగుమ తులు నిర్నిరోధంగా ఎల్లకాలమూ కొనసాగించవచ్చునన్నది ఈ సూత్రానికి ప్రాతిపదిక. ఈ ప్రాతిపదిక పూర్తిగా అసంబద్ధమైనది. కాని దానిమీద విమర్శలు ఎక్కువగా రాలేదు. మార్కెట్ లో ప్రభుత్వం జోక్యం కల్పించుకోరాదంటూ ఒఇసిడి చేసిన రెండో వాదన మీదనే ఎక్కువగా విమర్శలు వచ్చాయి. ఒఇసిడి దృష్టాంతంగా చూపిస్తున్న తూర్పు ఆసియా దేశాలలో సైతం జరిగిన పారిశామిక అభివృద్ధి కేవలం మార్కెట్ శక్తులకు వదలిపెట్టినందువల్లే సంభవించినది కాదు. ఆ దేశాల ప్రభుత్వాలు తమ తమ దేశీయ మార్కెట్లను కాపాడుకుంటూ తద్వారా అధిక లాభాలను ఆర్జిస్తూ ప్రపంచ మార్కెట్లో తమ సరుకులను చౌకగా అమ్మగలిగినందువలన ఆ దేశాల్లో వృద్ధి వేగంగా జరిగింది. కాని ఒఇసిడి అధ్యయనం ఆ దేశాలలోని దేశీయ డిమాండ్ సంగతిని పూర్తిగా విస్మరించింది. ఆ తూర్పు ఆసియా దేశాలన్నీ చిన్న చిన్న దేశాలన్న పేరుతో వాటి దేశీయ డిమాండ్ విషయం అప్రధానమైనదిగా ఒఇసిడి అధ్యయనం పరిగణించింది. ప్రపంచ మార్కెట్ చాలా పెద్దది గనుక ఒక చిన్న దేశం ఎంత మోతాదులో ఎగుమతులు పెంచినా, వాటన్నింటినీ ప్రపంచ మార్కెట్ కొనుగోలు చేయగలుగుతుంది అన్నదే ఒఇసిడి అధ్యయన రచయితల వాదన. ఏదో ఒక చిన్న దేశం విషయంలోనైతే ఈ వాదన చెల్లుతుంది. కాని ఏకకాలంలో అనేక దేశాలు తమ ఎగుమతులను పెంచి ప్రపంచ మార్కెట్ లోకి పంపితే వాటన్నింటినీ ఆ ప్రపంచ మార్కెట్ ఏ విధంగా ఇముడ్చుకోగలదు ? అందుచేత ఒఇసిడి రచయితల వాదన మొత్తం మూడవ ప్రపంచ దేశాలన్నింటినీ కలిపి చూసినప్పుడు, ఇండియా వంటి పెద్ద దేశాలను గమనంలోకి తీసుకున్నప్పుడు చెల్లదు. ‘పొదుపు చేయడం ద్వారా సంపన్నులు కావచ్చు’ననే సూత్రంలో ఉన్న అసంబద్ధత వంటిదే ఒఇసిడి రచయితల వాదన. వినియోగానికి ఖర్చు చేయకుండా పొదుపు చేయడం వలన సంపన్నులు కావచ్చును అనేది సూత్రం. దాని ప్రకారం ఒక వ్యక్తి పొదుపు చేసి ధనవంతుడు కాగలుగుతాడు. కాని అదే పొదుపును అందరూ చేస్తే అప్పుడు దేశం మొత్తం మీద స్థూల డిమాండ్ పడిపోతుంది. దాంతో ఆర్థిక మాంద్యం తలెత్తుతుంది. దాని వలన ఆదాయాలు, ఉపాధి అవకాశాలు తగ్గిపోతాయి. ఒక వ్యక్తి విషయంలో పని చేసే పొదుపు సూత్రం మొత్తం అందరు వ్యక్తులకూ వర్తింపజేయడం కుదరదు. అలాగే ఒక చిన్న దేశం విషయంలో ఒఇసిడి రచయితలు ప్రతిపాదించిన సూత్రం అన్ని దేశాలకూ ఆటోమేటిక్ గా వర్తించదు. ఒఇసిడి గ్రంథ రచయితలు ఇండియా విషయంలో మరొక తప్పుడు వాదనను ముందుకు తెచ్చారు. తన దేశీయ మార్కెట్ ను బలోపేతం చేసుకోవడం మీదనే ఇండియా ఎక్కువగా దృష్టి పెడుతున్నందువల్ల అంతర్జాతీయ మార్కెట్లో ఒకప్పుడు ఇండియాకు ఉండిన వాటా క్రమంగా తగ్గిపోతోందన్నదే వారి వాదన. అంతర్జాతీయ మార్కెట్‌లో డిమాండ్ పరిమితమైనందువల్ల కాక, ఇండియా ఎక్కువ ఎగుమతులు చేయలేకపోవడం వల్లే ఈ పరిస్థితి ఎదురైందన్నది వారి నిర్ధారణ. ఇది పూర్తిగా తప్పుడు వాదన. ఒకానొక దేశం చేసే ఎగుమతులకు అంతర్జాతీయ మార్కెట్లో డిమాండ్ తక్కువగా ఉండి ఆ దేశపు ఎగుమతుల వృద్ధి ఒక్క శాతం మాత్రమే ఉందనుకుందాం. అప్పుడు ఆ దేశం దిగుమతులపై ఆధారపడడం తగ్గించి వాటిని తన దేశంలోనే ఉత్పత్తి చేసే ‘అంతర్ముఖ వ్యూహాన్ని’ అనుసరించిందనుకుందాం. అప్పుడు ఎగుమతులు ఆ దేశానికి జాతీయ ప్రాధాన్యతగా కొనసాగవు. దాని వలన ఆ దేశపు ఎగుమతులలో వృద్ధి ఉండదు. అప్పుడు ప్రపంచ మార్కెట్లో ఆ దేశపు వాటా తగ్గిపోతుంది. అందుకు ఆ దేశపు అభివృద్ధి వ్యూహాన్ని తప్పు బట్టగలమా? ప్రపంచ మార్కెట్ లో డిమాండ్ తక్కువగా ఉండడం అన్న అంశం వద్ద మొదలైన క్రమాన్ని తలకిందులు చేసి అభివృద్ధి వ్యూహం వల్లే మార్కెట్ వాటా తగ్గిపోయిందనడం ఏ తర్కానికీ అందని చెత్త వాదన. ఆ విధంగా ఒఇసిడి సైద్ధాంతిక ‘చేతివాటాన్ని’ ప్రదర్శించింది. తూర్పు ఆసియా దేశాల అనుభవాల మీద తప్పుగా వ్యాఖ్యానించింది. అక్కడ రాజ్యం నిర్వహించిన ‘రక్షక’ పాత్రను విస్మరించింది. మరోపక్క అంతర్జాతీయ మార్కెట్‌లో ఎప్పుడూ అంతులేని డిమాండ్ ఉంటుందన్న తప్పుడు సూత్రాన్ని ముందుకు తెచ్చింది. ఈ ఒఇసిడి రచయితలు చేసిన వాదలనపై ఆధారపడి నయా ఉదారవాద విధానాలను సమర్థించే వాదనలు రూపొందాయి. కనుక ఆ వాదనలు కూడా చెల్లేవి కావు.సంపన్న పెట్టుబడిదారీ దేశాలన్నీ తమ వద్ద సాగే పారిశ్రామిక కార్యకలాపాలను తక్కువ వేతనాలకు కార్మికులు లభించే మూడవ ప్రపంచ దేశాలకు తరలిస్తాయి కనుక ఆ అవకాశాన్ని మూడవ ప్రపంచ దేశాలు అందిపుచ్చుకుని ఎగుమతులను పెంచి ఆర్థిక వృద్ధి సాధించాలన్న వాదనలో మరొక పొరపాటు కూడా ఉంది. తమ దేశాల నుండి పారిశ్రామిక కార్యకలాపాలు బైటకు తరలిపోయి ఆర్థిక వృద్ధి దిగజారిపోతూ వుంటే ఆ సంపన్న దేశాలు అలాగే చూస్తూ ఊరకే ఉండిపోతాయా? తమ ఆర్థిక వృద్ధిని తిరిగి పెంచుకునేందుకు అవి తప్పనిసరిగా పూనుకుంటాయి.

# ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం!

## బీఆర్ఎస్ శ్రేణుల నిరసనతో దద్దరిల్లిన అశ్వారావుపేట రింగ్ రోడ్డు సెంటర్ మహిళా ఎమ్మెల్యేలపై అసభ్య ప్రవర్తన, అక్రమ అరెస్టులపై ఆగ్రహజ్వాలలు






అశ్వారావుపేట సెప్టెంబర్ 8 (నిర్భయ వార్త జిల్లా ప్రతినిధి )పజాస్వామ్యయుతంగా నిరసన తెలిపే హక్కులను సైతం కాలరాస్తూ, ప్రతిపక్షాలపై అణచివేత ధోరణి ప్రదర్శిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిరసనగా అశ్వారావుపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు భారీ ఆందోళన చేపట్టాయి. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తూ, సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి వంటి మహిళా ప్రజాప్రతినిధుల పట్ల పోలీసులు దురుసుగా ప్రవర్తించడాన్ని, కాంగ్రెస్ నేతలు అసభ్యకర పదజాలంతో దూషించడాన్ని నిరసిస్తూ కాసాని పద్మ, కౌన్సిలర్ ఉదయజ్యోతిల నాయకత్వంలో ఈ నిరసన కార్యక్రమం ఘనంగా జరిగింది.

**అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం,**

కార్యక్రమంలో భాగంగా ముందుగా భారత రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు, భారీగా తరలివచ్చిన మహిళలు వినతిపత్రం అందజేశారు. దేశంలో రాజ్యాంగబద్ధమైన హక్కులను, ప్రజాస్వామ్య సూత్రాలను కాపాడాలని ఈ సందర్భంగా కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక, మహిళా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని నిరసనను విజయవంతం చేశారు.

**రింగ్ రోడ్డు సెంటర్ లో బైఠాయింపు,**

అనంతరం అశ్వారావుపేట ప్రధాన కూడలి అయిన రింగ్ రోడ్డు సెంటర్ వద్ద బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. దీంతో ఆ ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పోలీసులు రంగప్రవేశం చేసి నిరసనను అడ్డుకునేందుకు, ఆందోళనకారులను చెదరగొట్టేందుకు ప్రయత్నించినప్పటికీ బీఆర్ఎస్ శ్రేణులు ఏమాత్రం వెనక్కి తగ్గలేదు. పోలీస్ యంత్రాంగం వలయంలో సైతం బీఆర్ఎస్ నాయకులు ధైర్యంగా నిలబడి, కాంగ్రెస్ ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో, బీఆర్ఎస్ అనుకూల నినాదాలతో అశ్వారావుపేట వీధులను దద్దరిల్లజేశారు. ప్రజల పక్షాన పోరాడుతున్న తమ గొంతును నొక్కడం ఎవరి తరమూ కాదని, ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని నాయకులు ఈ సందర్భంగా హెచ్చరించారు. ప్రజాహక్కుల పరిరక్షణకు, కాంగ్రెస్ ప్రభుత్వ అణచివేతకు వ్యతిరేకంగా సాగిన ఈ పోరాట కార్యక్రమంలో మండల నాయకులు భూక్యా ప్రసాద్, జుజ్జురపు శ్రీరామ్ మూర్తి, ఓగ్గిలా పూజా, సత్యవరపు సంపూర్ణ, గుడవర్తి వెంకటేశ్వరరావు, సర్పంచ్ లు సోడెం భారతి, మిద్దిన వెంకట నరసమ్మ, తోట వెంకటమ్మతో పాటు కొనసోతు నవీన్, రహీం మునీషా, ఇస్లావత్ లక్ష్మి, ఆరేపల్లి సౌజన్య, మోటూరి మోహన్, ్ాఖ రఫీ, శెట్టిపల్లి రఘురాం, బుద్దె పద్మ, జాక్కం బలరాం, జుజ్జురపు రాంబాబు, నార్లపాటి చిన్న అబ్బాయి, గంధం ఆనంద్, బానోత్ ఆదిలక్ష్మి, బానోత్ జ్యోతి, నార్లపాటి అనిల్, కొనసోతు తిరుపతమ్మ, భూక్యా ఉమా, భూక్యా పద్మ, సెగ్గెం రవి, బాలికొండ కిరణ్, అఖిల్, సోమని రమేష్, మందపాటి రవి, రాయల్ భరత్ మరియు పెద్ద సంఖ్యలో మహిళలు, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొని తమ నిరసన తెలిపారు.

# సాహస రత్నం.. నారంవారిగూడెం మాణిక్యం!

## అశ్వారావుపేట గడ్డ గర్వించదగ్గ మహా కళాకారుడు 'భూకావత్ కృష్ణ నాయక్'కు జాతీయ పురస్కారం!




అశ్వారావుపేట సెప్టెంబర్ 8 (నిర్భయ వార్త జిల్లా ప్రతినిధి) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట మండలంలోని నారంవారిగూడెం గ్రామానికి చెందిన మట్టి బిడ్డ, అత్యంత భయంకర సాహస వీరుడు భూకావత్ కృష్ణ నాయక్ జాతీయ స్థాయిలో మరో అరుదైన గౌరవాన్ని దక్కించుకున్నారు. తన ప్రాణాలను సైతం లెక్కచేయక ప్రదర్శించే అద్భుతమైన సాహస కళలతో, మూఢనమ్మకాల చీకట్లను పారద్రోలే విజ్ఞాన దీపికగా ఆయన సమాజంలో చైతన్యం రగిలిస్తున్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో తన ప్రతిభను ప్రదర్శించి, ఆయా ప్రాంతాల ప్రముఖుల నుండి ఎన్నో ప్రశంసలు, అవార్డులు అందుకని అశ్వారావుపేట మండలానికే కీర్తి పతాకాన్ని ఎగురవేసిన ఈ సాహసమూర్తిని తాజాగా నెల్లూరు వేదికగా 'జాతీయ మోటివేషన్ కళాకారుడిగా' గుర్తించి ఘనంగా సత్కరించారు.

**నెల్లూరులో ఘన సత్కారం -- ప్రశంసల జల్లు**

నెల్లూరు (పొట్టి శ్రీరాములు జిల్లా) లోని 'వి.యస్.ఆర్ కళ్యాణ మంటపం' లో శ్రీ ఎంబీ రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలుగు రాష్ట్రాల్లోని సాహితీ, కళా రంగాల్లో విశేష కృషి చేసిన ప్రముఖులకు జాతీయ పురస్కార ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. ప్రజల్లో దాగి ఉన్న మూఢనమ్మకాలను పారద్రోలుతూ, సైన్స్ పరిజ్ఞానంపై అవగాహన కల్పిస్తూ, యువతలో జీవ చైతన్యాన్ని నింపుతున్న కృష్ణ నాయక్ సేవలను గుర్తించి, వేదికపై ఉన్న పలువురు ప్రముఖులు ఆయనకు ప్రశంసా పత్రం మరియు జాతీయ అవార్డును అందజేశారు.

సత్కరించిన ప్రముఖులు, ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ గారు (ఎంబీ రావు ఫౌండేషన్ ఛైర్మన్) సాధనాల వెంకట స్వామినాయుడు గారు (ప్రముఖ సినీ గేయ రచయిత, హైదరాబాద్) మామిళ్ళ వెంకట లోకనాథ్ గారు (రిటైర్డ్ ఐజూ, జాతీయ సనాతన ధర్మ సంస్థ ఛైర్మన్, హైదరాబాద్) డాక్టర్ మందపాటి సత్యనారాయణ రెడ్డి గారు (ప్రముఖ సాహిత్య వేత్త, హైదరాబాద్) డాక్టర్ కొచ్చెర్లకోట వెంకట సత్యనారాయణ మూర్తి గారు (రిటైర్డ్ ప్రొఫెసర్, వైజాగ్)

**మరిన్ని శిఖరాలను అధిరోహించాలి!**

మట్టిలో దాగి ఉన్న మాణిక్యంలా నారంవారిగూడెం నుంచి వచ్చి, జాతీయ వేదికలపై అశ్వారావుపేట పేరును నిలబెడుతున్న భూకావత్ కృష్ణ నాయక్ గారు భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ పురస్కారాలు అందుకోవాలని, ఆయన సాహస కళా ప్రస్థానం నిరంతరం కొనసాగాలని ' అశ్వారావుపేటలో ఉన్న ప్రముఖులు , మరియు స్థానిక ప్రజలు, కళాభిమానులు మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు.

# కామ్రేడ్ జేమ్స్ వర్ధంతి సభ నిర్వహించే నైతిక హక్కు లేదు

## న్యూడెమోక్రసీ కర్నూలు జిల్లా నాయకత్వంపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలి సీపీఐ(ఎంఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి షేక్ షావలి

హైదరాబాద్ సెప్టెంబర్ 8 నిర్భయవార్త స్టేట్ బ్యూరో: కామ్రేడ్ కదిరికోట జేమ్స్ నాలుగో వర్ధంతి సభను నిర్వహించే నైతిక హక్కు కర్నూలు జిల్లా సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ వి.వి. వర్గానికి లేదని సీపీఐ(ఎంఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి షేక్ షావలి అన్నారు. సెప్టెంబర్ 7న ఎమ్మిగనూరులో న్యూడెమోక్రసీ పేరుతో నిర్వహించిన జేమ్స్ వర్ధంతి కార్యక్రమం తమ పార్టీకి చెందిన అమరవీరుడిని అవమానించేలా ఉందని ఆయన ఆరోపించారు.కామ్రేడ్ కె. జేమ్స్ తన చివరి శ్వాస వరకు సీపీఐ(ఎంఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ పేరుతో పనిచేశారని, ఈ విషయాన్ని ఉద్దేశపూర్వకంగా విస్మరించి న్యూడెమోక్రసీ పేరుతో ఆయన వర్ధంతి సభ నిర్వహించడం సరికాదని షేక్ షావలి పేర్కొన్నారు. ఇలాంటి చర్యలు న్యూడెమోక్రసీ అనుసరిస్తున్న ద్వంద్వ విధానాలకు నిదర్శనమని విమర్శించారు.కర్నూలు జిల్లా న్యూడెమోక్రసీ నాయకత్వం వ్యవహరించిన తీరుపై ఆ పార్టీ రాష్ట్ర నాయకత్వం వెంటనే విచారణ జరిపి, బాధ్యులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. వర్ధంతి పేరిట కామ్రేడ్ జేమ్స్‌ను అవమానించినందుకు న్యూడెమోక్రసీ నాయకత్వం బేషరతుగా క్షమాపణలు చెప్పాలని కోరారు.

**కార్యాలయంలో అక్రమ ప్రవేశంపై ఆరోపణలు**

సెప్టెంబర్ 6న ఎమ్మిగనూరు సోగునూరు రోడ్డులోని తమ ఐఎఫ్‌టీయూ కార్యాలయ ఆవరణలోకి అనధికారికంగా ప్రవేశించి, ఎవరూ లేని సమయంలో కార్యాలయం ముందు అఖిల భారత రైతుకూలీ సంఘం పేరిట కార్యక్రమం నిర్వహించినట్లు తప్పుడు ప్రచారం చేశారని షేక్ షావలి ఆరోపించారు. ఈ ఘటనపై కూడా సంబంధిత నాయకత్వం స్పందించాలని కోరారు. ఆదోని, ఎమ్మిగనూరు ప్రాంతాల్లో తమ పార్టీకి చెందిన కొందరు ఐదు నెలల క్రితం పార్టీని వీడి న్యూడెమోక్రసీలో చేరారని, అనంతరం విలీనం పేరుతో తమ పార్టీ శ్రేణులను, విప్లవ ప్రజానీకాన్ని రెచ్చగొట్టే విధంగా కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. రెండు సంస్థల మధ్య ఘర్షణలకు దారితీసే విధంగా వ్యవహరించడం మానుకోవాలని సూచించారు.ఎమ్మిగనూరుకు చెందిన ఏసేపు, అనీఫ్, ఆదోనికి చెందిన కె. నర్సన్న, చిన్నహరివాణం ప్రసాద్ తదితరుల ప్రోత్సాహంతో న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు మల్లికార్జున్, రాజు, ప్రసాద్, జయన్నలు తమ వైఖరిని మార్చుకోవాలని షేక్ షావలి కోరారు. రాజకీయ



అవగాహన లేకుండా ప్రాంతీయ, వ్యక్తివాద ధోరణులతో తప్పుడు ప్రచారాలు చేస్తే సహించబోమని హెచ్చరించారు. విప్లవ సంస్థల మధ్య అనవసర ఘర్షణలకు తావులేకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ఇలాంటి కవ్వింపు చర్యలకు పాల్పడుతున్న వారిపై ఆంధ్రప్రదేశ్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకత్వం తక్షణమే క్రమశిక్షణ చర్యలు చేపట్టాలని షేక్ షావలి డిమాండ్ చేశారు.

# వైరా నియోజకవర్గంలోని పిహెచ్సి ల అప్‌గ్రేడేషన్‌కు ఎమ్మెల్యే వినతి



ఖమ్మం సెప్టెంబర్ 8 నిర్భయవార్త రిపోర్టర్. ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నరసింహను కలిసిన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్. అసెంబ్లీ మినిస్టర్స్ ఛాంబర్‌లో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నరసింహ ని వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వైరా నియోజకవర్గంలోని సింగరేణి, ఏన్కూరు, జూలూరుపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను (్ాఎజ) అప్‌గ్రేడ్ చేయాలని కోరుతూ మంత్రికి వినతిపత్రం అందజేశారు. నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు అత్యవసర వైద్య సేవలు మరింత చేరువయ్యేలా ఆయా్ాఎజలను ఉన్నతీకరించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే మంత్రికి వివరించారు. ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని ్ాఎజల అప్‌గ్రేడేషన్‌కు అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి ని కోరారు.

# లంచ్ హౌర్ డిమాన్‌స్ట్రేషన్ కార్యక్రమం





హైదరాబాద్ సెప్టెంబర్ 8 నిర్భయవార్త సిటీ బ్యూరో ఈ రోజు సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయ ఆవరణలో TGEJAC హైదరాబాద్ సిటీ నాయకులు కందూరి వెంకట్, కన్వీనర్ , కట్కూరి శ్రీకాంత్, చైర్మన్లు ఇచ్చిన పిలుపు మేరకు చలో హైదరాబాద్ నందు సెప్టెంబర్ 10 మహా ధర్నా లో భాగంగా సమాచార పౌర సంబంధాల శాఖలో లంచ్ హౌర్ డిమాన్‌స్ట్రేషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉన్నతాధికారులు నుండి చిన్న స్థాయీ ఉద్యోగుల వరకు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రధాన సమస్యలైన PRC అమలు, (6) DA లు విడుదల, CPS రద్దు OPS అమలు, GPF బఖాయిలు విడుదల, EHS స్కీం ఆరోగ్య పథకం అమలు మరియు వివిధ అంశాలపై నిరసనలు తెలపడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో GEJAC న్యాయకులు కట్కురి శ్రీకాంత్, కందూరి వెంకట్, TGO నాయకులు కృష్ణ యాదవ్, శ్రీమతి వనజ, వెంకటేష్, సమాచార శాఖ ఉన్నతాధికారులు శ్రీయుత శ్రీ డి.శ్రీనివాస్, ఎస్.వెంకటేశ్వర్ రావు, హాష్మి, జైరాంమూర్తి, శ్రీమతి యామిని, సంపత్, గోవర్ధన్, TNGOs I & PR యూనిట్ కార్యవర్గ సభ్యులు డి.జితేందర్, సి. నాగరాజు, రాజకుమార్, అఖిల్, ఎ. అనిల్, ఎం.మీనాక్షి, ఇందిరా, టి. దుర్గాప్రసాద్, టి.స్వర్ణలత, చిరంజీవి, శ్రీకాంత్ మరియు సమాచార శాఖ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# విగ్రహాల విక్రయ కేంద్రాల వద్ద భద్రతా ప్రమాణాలు పాటించాలి -- ఎస్సై

**కారేపల్లి సెప్టెంబర్ 8 నిర్భయవార్త రిపోర్టర్.** గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానున్న తరుణంలో విగ్రహాల తయారి, విక్రయాల వద్ద రక్షణ, భద్రత చర్యలను కారేపల్లి ఎస్సై బైరు గోపి పరిశీలించారు. మంగళవారం కారేపల్లి క్రాస్ రోడ్ లోని వినాయక విగ్రహాల తయారి కేంద్రాన్ని సందర్శించిన ఎస్సై విగ్రహాల ఎత్తు, బరువు, తయారికి వినియోగించిన వస్తువుల గురించి తయారిదారులతో చర్చించారు. విగ్రహాలు తీసుకెళ్లే సమయంలో విద్యుత్ వైర్లు తగలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. గణేష్ మండపాలనిర్వహణపై ఖమ్మం సీపీ సునీల్ దత్ సూచనలకు ఆదారం ప్రతి ఒక్కరు నడుచుకోవాలని కోరారు. మండపాల వివరాలు తప్పనిసరిగా పోలీస్ పోర్టల్ లో నమోదు చేసుకోని అనుమతులు పొందాలని సూచించారు. ఎస్సై వెంట కానిస్టేబుల్ శంకర్ ఉన్నారు.



# పినపాక కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

-ఎమ్మెల్సీ తాతా మధు వెంటనే రాజీనామా చేయాలి
-దళితులను చిన్నచూపు చూస్తున్న బీఆర్ఎస్ పార్టీ
-తాతా మధు బహిరంగంగా క్షమాపణలు చెప్పాలి
-ముక్కు నేలకు రాసి శబ్దాలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు
- రాబోయే ఎన్నికల్లో గెలిచేది కాంగ్రెస్ పార్టీయే
- పినపాక కాంగ్రెస్ మండల అధ్యక్షులు పేరం వెంకటేశ్వర్లు



పినపాక, సెప్టెంబర్ 08, నిర్భయ వార్త ప్రతినిధి. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై ఎమ్మెల్సీ తాతా మధు అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ పినపాక మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పేరం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం రాజ్యాంగ వ్యవస్థను, ప్రజాస్వామ్య విలువలను అవమానించడమేనని కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. తాతా మధు వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థను, రాజ్యాంగ పదవుల గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ప్రజాప్రతినిధిపై ఉందని వారు పేర్కొన్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షులు పేరం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దళితులను టీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ దూరంగానే ఉంచుతుందని ఆరోపించారు. దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై ఎమ్మెల్సీ తాతా మధు అనుచిత వ్యాఖ్యలు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థను, దళితుల గౌరవాన్ని కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన తాతా మధును వెంటనే ఎమ్మెల్సీ పదవి నుంచి బర్తరఫ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నాయకులు ముక్కు నేలకు రాస్తూ.... శబదాలు చేస్తున్నారని, నేల పవిత్రమైనదని అబద్ధపు మాటలతో వాగ్దానాలు చేయెుద్దని బీఆర్ఎస్ నాయకులను హెచ్చరించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గొడిశాల రామనాథం మాట్లాడుతూ.... తాతా మధును వెంటనే అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దళితులపై అనుచిత వాక్యాలు చేయడం సరికాదన్నారు. రాబోయే ఎన్నికల్లో దళితులు బీఆర్ఎస్ పార్టీని ఓడించడం తధ్యమని శపథం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ గంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై ఎమ్మెల్సీ తాతా మధు అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని అన్నారు. రాజ్యాంగబద్ధమైన స్పీకర్ పదవికి గౌరవం ఇవ్వాలని, ప్రజాస్వామ్య వ్యవస్థను కించపరిచే వ్యాఖ్యలను ప్రతి ఒక్కరూ ఖండించాలని ఆయన పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బోడా రమేష్ మాట్లాడుతూ.... ప్రజాస్వామ్య వ్యవస్థను అవమానించే విధంగా ఎమ్మెల్సీ తాతా మధు వ్యాఖ్యలు ఉన్నాయని అన్నారు. ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా వ్యాఖ్యలు చేసిన తాతా మధు వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేకుంటే జిల్లా వ్యాప్తంగా, మండల వ్యాప్తంగా ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. పినపాక ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చిట్టిమల్ల ప్రసాద్ మాట్లాడుతూ... ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడిన మాటలు దళిత సామాజిక వర్గాన్ని కించపరిచేలా ఉన్నాయని ఆరోపించారు. దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన తాతా మధుపై వెంటనే ఎస్సీ,

ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఎమ్మెల్సీ పదవి నుంచి తాతా మధును వెంటనే బర్తరఫ్ చేయాలని ఆయన కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ కాంగ్రెస్ నాయకులు సర్పంచులు ఉపసర్పంచ్ లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోదావరి, సాగర్ జలాలను త్రాగునీటి అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ వినియోగించాలి... జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

### వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో నీటి ప్రవాహాలను నిరంతరం పర్యవేక్షించాలి



ఖమ్మం, సెప్టెంబరు 08 నిర్భయవార్త రిపోర్టర్. సాగర్, గోదావరి జలాలను త్రాగునీటి అవసరాలకు ప్రాధాన్యతతో కాపాడుకోవాలని, రైతులు నీటి అవసరమున్న పంటలకు బదులుగా ప్రత్యామ్నాయ పంటల సాగువైపు మళ్లాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ కోరారు.మంగళవారం ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని పల్లెగూడెం ఎన్ఎస్పీ కాల్వ లింకు కెనాల్ పునరుద్ధరణ పనులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సాగర్ జలాల ప్రవాహాన్ని పరిశీలించి, సాగర్ కాలువ నుంచి ఏదులాపురం చెరువుకు నీటి సరఫరా జరిగే కాలువ, తూము మరమ్మత్తు పనుల పై మున్సిపల్ కమిషనర్ సంబంధిత అధికారుల నుంచి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత కాలువ పరిస్థితి, సాగర్ కాలువ నుంచి ఏదులాపురం చెరువు వరకు ఉన్న దూరం, నీటి సాఫీగా ప్రవహించేందుకు అనువైన పరిస్థితులు తదితర అంశాలపై కలెక్టర్ ఆరా తీశారు. సాధ్యమైనంత త్వరితగతిన కాలువ, తూము పునరుద్ధరణ పనులను పూర్తిచేయాలని, త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తుగా సమన్వయంతో చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా ఏదులాపురం మున్సిపాలిటీ, ఖమ్మం రూరల్ మండలం పరిధిలో నిర్వహిస్తున్న ఎస్.ఐ.ఆర్. ప్రక్రియ పై ఆరా తీశారు. నోటీసులు అందుకున్న ఓటర్లు ఏ ఒక్కరు మిస్ కాకుండా ప్రతి ఒక్కరిని హియరింగ్ కు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సంబంధిత ధ్రువీకరణ పత్రాలను అందించేందుకు సైతం చర్యలు చేపట్టాలన్నారు.అనంతరం రఘునాథపాలెం మండలం వి. వెంకటాయపాలెం డీప్‌కట్ వద్ద జలాల పరిస్థితిని పరిశీలించారు. అధికారులు, ఇంజినీర్లతో ప్రస్తుత నీటి లభ్యత, త్రాగునీటి సంరక్షణ, వివిధ కాలువలు, రెగ్యులేటర్లు, చెరువులకు చేరుతున్న నీటి ప్రవాహాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మంగళవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ప్రస్తుతం సూపర్ ఎల్‌నినో పరిస్థితుల ప్రభావంతో గోదావరి, కృష్ణా బేసిన్ పరిధిలో వర్షపాతం తక్కువగా నమోదవుతున్న నేపథ్యంలో గోదావరి, సాగర్ నుంచి తరలిస్తున్న నీటిని త్రాగునీటి అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ వినియోగించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎక్కడా త్రాగునీటి సమస్య తలెత్తకుండా అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. అందుబాటులో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించాలని, త్రాగునీటి అవసరాలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ప్రాధాన్యత క్రమంలో నీటిని వినియోగించాలని అన్నారు. వివిధ కాలువలు, రెగ్యులేటర్లు, చెరువులకు చేరుతున్న నీటి ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు.నీటి ప్రవాహాల్లో ఎలాంటి అంతరాయం ఏర్పడకుండా కాలువలు, రెగ్యులేటర్లు, అవుట్‌లెట్లను నిరంతరం తనిఖీ చేయాలని, నీటి లభ్యతను బట్టి చెరువులను నింపేందుకు సమన్వయంతో చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో ఇర్రిగేషన్ సీఈ వాసంతి, ఖమ్మం ఎస్ఈ ఎం. వెంకటేశ్వర్లు, ఆర్డీవో శ్రీనివాస్, వైరా ఈఈ బాబురావు, ఏదులాపురం మునిసిపల్ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, తహసీల్దార్లు వినయేందర్ రెడ్డి, అరుణ, ఇరిగేషన్ ఏఈ విక్రమ్ తో పాటు పలువురు మున్సిపల్, ఇరిగేషన్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## తాత మధు వ్యాఖ్యల పై దళితుల ఆగ్రహం

### దిష్టిబొమ్మ దహనం బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్
### దళిత ఆత్మగౌరవాన్ని కించపరిస్తే సహించేది లేదని హెచ్చరిక





ములుగు సెప్టెంబర్ 8 (నిర్భయ వార్త జిల్లా ప్రతినిధి) తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు చేసినట్లు పేర్కొంటున్న అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ వెంకటాపురం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చిట్యాల సాగర్ ఆధ్వర్యంలో తాత మధు దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు.కాంగ్రెస్ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, నాయకులు మోహన్ రావు, మన్యం సునీల్, చిడెం సాంబశివరావు, మాజీ జడ్పీటీసీ పాయం రమణతో పాటు మండల కమిటీ నాయకులు, దళిత సమాజ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై చేసిన వ్యాఖ్యలకు తాత మధు దళిత సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.దళితుల ఆత్మగౌరవాన్ని కించపరిచే విధానాలను సహించబోమని, అహంకార ధోరణితో వ్యవహరించే బీఆర్ఎస్ నాయకులకు రాబోయే రోజుల్లో ప్రజలే తగిన సమాధానం చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మన్యం సునిల్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిడెం సాంబశివరావు, మండల అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్, పీఏసీఎస్ చైర్మన్ చిడెం మోహన్రావు, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చిట్టెం సాయి, మాజీ జెడ్పీటీసీ పాయం రమణ, మాజీ ఎంపీటీసీ సీతాదేవి, ఆర్కే, జి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎడజర్లపల్లి ఆదివాసీల భూములకు రక్షణ కల్పించాలి

## కత్తులు, గొడ్డళ్లతో బెదిరిస్తున్న గిరిజనేతరులపై కఠిన చర్యలు తీసుకోవాలి
## ఎల్‌టీఆర్ చట్టాన్ని పటిష్టంగా అమలు చేసేందుకే భూ రీ--సర్వే జరగాలి
## ఏఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహామూర్తి





వాజేడు, సెప్టెంబర్ 8 (నిర్భయ వార్త జిల్లా ప్రతినిధి) ములుగు జిల్లా వాజేడు మండలంలోని ఎడజర్లపల్లి గ్రామ ఆదివాసీల భూ సమస్యను తక్షణమే పరిష్కరించి, వారి సాగు భూములకు రక్షణ కల్పించాలని ఆదివాసీ నవనిర్మాణ సేన (ఏఎన్ఎస్) రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహామూర్తి డిమాండ్ చేశారు. ఆదివాసీలు తరతరాలుగా సాగు చేసుకుంటున్న భూముల్లోకి గిరిజనేతరులు అక్రమంగా ప్రవేశిస్తూ కత్తులు, గొడ్డళ్లతో బెదిరింపులకు పాల్పడుతున్నారని, ఇలాంటి ఘటనలపై అధికారులు నిర్లక్ష్యం వహించడం ఆందోళనకరమని ఆయన అన్నారు. మంగళవారం వాజేడు రెవిన్యూ కార్యాలయంలో రెవిన్యూ గిరిధావర్ స్వామిని కలిసి ఎడజర్లపల్లి భూ సమస్యపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నర్సింహామూర్తి మాట్లాడుతూ.. ఎడజర్లపల్లి గ్రామంలోని ఆదివాసీలు తమ ఆధీనంలో ఉన్న భూములను సాగు చేసుకునేందుకు ప్రయత్నిస్తే కొందరు గిరిజనేతరులు అడ్డుకుంటూ, భూముల్లోకి వస్తే చంపేస్తామని బెదిరిస్తున్నారని ఆరోపించారు. దీంతో ఆదివాసీ కుటుంబాలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నాయని, బాధితులకు తక్షణమే రక్షణ కల్పించాలని అధికారులను కోరినట్లు తెలిపారు.

**పట్టాలు ఉన్నా భూములు స్వాధీనం చేసుకోలేని పరిస్థితి**

ఎడజర్లపల్లి పరిధిలోని సర్వే నంబర్లు 25, 32లో ఆదివాసీలకు పట్టాలు ఉన్నప్పటికీ, వారి భూములను గిరిజనేతరులు ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని నర్సింహామూర్తి ఆరోపించారు. పట్టాలు, సాగు హక్కులు ఉన్నప్పటికీ తమ భూముల్లోకి వెళ్లడానికి భయపడాల్సిన పరిస్థితి ఏర్పడటం అధికార యంత్రాంగం వైఫల్యానికి నిదర్శనమన్నారు. ప్రభుత్వ భూములు, ఆదివాసీల భూములు ఆక్రమణలకు గురవుతున్నా రెవిన్యూ అధికారులు పట్టించుకోకపోవడం సరికాదన్నారు. ప్రభుత్వ భూములను పరిరక్షించాల్సిన బాధ్యత రెవిన్యూ శాఖపై ఉందని, ఆక్రమణలను అడ్డుకోకుండా మౌనం వహిస్తే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి బాధ్యులపై చర్యలు కోరుతామని హెచ్చరించారు.

**బెదిరింపులకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవు**

ఆదివాసీలను భూముల నుంచి వెళ్లగొట్టేందుకు బెదిరింపులకు పాల్పడుతున్న వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంతో పాటు క్రిమినల్ చట్టాల కింద కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. భూమి హక్కుల విషయంలో వివాదాలు ఉన్నట్లయితే చట్టపరమైన మార్గాల్లో పరిష్కరించుకోవాలి తప్ప, ఆయుధాలతో బెదిరించడం, భౌతిక దాడులకు పాల్పడేలా వ్యవహరించడం ఎంతమాత్రం సమర్థనీయం కాదన్నారు.

ఆదివాసీ కుటుంబాలకు భద్రత కల్పించడంతో పాటు వివాదాస్పద భూములపై రెవిన్యూ, పోలీసు అధికారులు సంయుక్తంగా విచారణ నిర్వహించి వాస్తవ పరిస్థితులను గుర్తించాలని కోరారు.

**ఎల్‌టీఆర్ చట్టానికి విరుద్ధంగా ఎలాంటి చర్యలు ఉండకూడదు**

షెడ్యూల్డ్ ఏరియాల్లో ఆదివాసీల భూముల రక్షణకు ఉన్న ఎల్‌టీఆర్ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని నర్సింహామూర్తి పేర్కొన్నారు. షెడ్యూల్డ్ ప్రాంతాల్లో ఎన్నో కొత్త చట్టాలు, విధానాలు వచ్చినప్పటికీ ఆదివాసీల భూమి హక్కులను పరిరక్షించే ఎల్‌టీఆర్ నిబంధనలను ఉల్లంఘించే అధికారం ఎవరికీ లేదన్నారు. త్వరలో చేపట్టనున్న రెవిన్యూ భూ రీ--సర్వే ప్రక్రియ ఆదివాసీల భూములను మరింత స్పష్టంగా గుర్తించి, అక్రమ ఆక్రమణలను తొలగించే విధంగా ఉండాలని డిమాండ్ చేశారు. రీ--సర్వే పేరుతో గిరిజనేతరుల ఆక్రమణలకు చట్టబద్ధత కల్పించే ప్రయత్నాలు జరిగితే తీవ్రంగా వ్యతిరేకిస్తామని హెచ్చరించారు. షెడ్యూల్డ్ ఏరియాలో ప్రభుత్వ భూములు గిరిజనేతరుల ఆక్రమణకు గురైనట్లయితే రీ--సర్వే ద్వారా వాటిని గుర్తించి, ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకోవాలని సూచించారు. 22-ఏ భూముల పూర్తి జాబితాను ప్రజలకు అందుబాటులో ఉంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**అక్రమ నిర్మాణాలపైనా అధికారులకు ఫిర్యాదు**

వాజేడు మండలంలోని పలు గ్రామాల్లో గ్రామపంచాయతీ అనుమతులు లేకుండానే గిరిజనేతరులు నిర్మాణాలు చేపడుతున్న అంశాన్ని ఎంపీడీఓ కృపాకర్ దృష్టికి తీసుకెళ్లినట్లు నర్సింహామూర్తి తెలిపారు.

చెరుకూరు, మండపాక, వాజేడు తదితర గ్రామాల్లో అనుమతులు లేకుండా నిర్మాణాలు జరుగుతున్నాయని, వాటిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరినట్లు చెప్పారు. అనుమతులు లేని నిర్మాణాలను అడ్డుకోకుండా వాటికి యూజర్ చార్జీలు లేదా ఇంటి పన్నులు వసూలు చేయడం సరికాదని పేర్కొన్నారు.అక్రమ నిర్మాణాలను తొలుత గుర్తించి, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాల్సిన అధికారులు అందుకు భిన్నంగా వ్యవహరించడం చట్టబద్ధతపై ప్రశ్నలు తలెత్తేలా చేస్తోందన్నారు.

**పంచాయతీ కార్యదర్శులకు పేసా చట్టంపై అవగాహన కల్పించాలి**

షెడ్యూల్డ్ ఏరియాల్లో గ్రామపంచాయతీల విధులు, ఆదివాసీ హక్కులు, గ్రామసభ అధికారాల విషయంలో పేసా చట్టంపై పంచాయతీ కార్యదర్శులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని నర్సింహామూర్తి కోరారు.

ఆదివాసీ ప్రాంతాల్లో సాధారణ పంచాయతీ విధానాలతో పాటు షెడ్యూల్డ్ ఏరియాలకు వర్తించే ప్రత్యేక చట్టాలు, నిబంధనలను అధికారులు తప్పనిసరిగా తెలుసుకుని అమలు చేయాలని సూచించారు. చట్టాలపై సరైన అవగాహన లేకుండా నిర్ణయాలు తీసుకోవడం వల్ల ఆదివాసీల హక్కులకు నష్టం జరిగే అవకాశం ఉందన్నారు. ఆదివాసీల భూములు, హక్కులు, గ్రామసభ అధికారాల పరిరక్షణ కోసం ఏఎన్ఎస్ నిరంతరం పోరాటం చేస్తుందని, ఎడజర్లపల్లి భూ సమస్యను అధికారులు త్వరితగతిన పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని నర్సింహామూర్తి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసం నాగరాజు, జిల్లా అధ్యక్షులు ఎట్టి విద్యాసాగర్, నాయకులు తలండి ప్రసాద్, మనోజ్, అశోక్, మల్లి ఖార్జున్, వినోద్, ఏఎన్ఎస్ సోషల్ మీడియా అధికార ప్రతినిధి పాయం అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహాల విక్రయ కేంద్రాల వద్ద భద్రతా ప్రమాణాలు పాటించాలి -- ఎస్సై




**కారేపల్లి సెప్టెంబర్ 8 నిర్భయవార్త రిపోర్టర్.** గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానున్న తరుణంలో విగ్రహాల తయారి, విక్రయాల వద్ద రక్షణ, భద్రత చర్యలను కారేపల్లి ఎస్సై బైరు గోపి పరిశీలించారు. మంగళవారం కారేపల్లి క్రాస్ రోడ్ లోని వినాయక విగ్రహాల తయారి కేంద్రాన్ని సందర్శించిన ఎస్సై విగ్రహాల ఎత్తు, బరువు, తయారికి వినియోగించిన వస్తువుల గురించి తయారిదారులతో చర్చించారు. విగ్రహాలు తీసుకెళ్లే సమయంలో విద్యుత్ వైర్లు తగలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. గణేష్ మండపాలనిర్వహణపై ఖమ్మం సీపీ సునీల్ దత్ సూచనలకు ఆదారం ప్రతి ఒక్కరు నడుచుకోవాలని కోరారు. మండపాల వివరాలు తప్పనిసరిగా పోలీస్ పోర్టల్ లో నమోదు చేసుకోని అనుమతులు పొందాలని సూచించారు. ఎస్సై వెంట కానిస్టేబుల్ శంకర్ ఉ న్నారు.

# సీతక్క చొరవతో లక్నవరం నీళ్లు.. రైతుల పాలాభిషేకం

**పంటలను కాపాడేందుకు లక్నవరం సరస్సు నుంచి సాగునీరు విడుదల**

**అశోక్ సహకారంతో రైతుల సమస్యను మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాం: పాలడుగు వెంకటకృష్ణ**




**గోవిందరావుపేట, సెప్టెంబర్ 8 (నిర్భయ వార్త జిల్లా ప్రతినిధి)** రైతుల సమస్యలను తన సమస్యలుగా భావించి తక్షణమే స్పందించే రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క చొరవతో గోవిందరావుపేట మండలంలోని రైతుల పంటలను కాపాడేందుకు లక్నవరం సరస్సు నుంచి సాగునీటిని విడుదల చేయించినట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ తెలిపారు.రైతుల పంటలకు సాగునీరు అందేలా చర్యలు తీసుకున్న మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలుపుతూ రైతులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, రైతులు సీతక్క చిత్రపటానికి పాలాభిషేకం చేసి తమ కృతజ్ఞతలు తెలిపారు.గత పది రోజులుగా రంగాపురం, శ్రీరాంపతి, నరసింహుల కాలువ, కోట కాలువ పరిధిలోని రైతులు పంటలకు సాగునీరు అందించాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులను ఆశ్రయించారని వెంకటకృష్ణ తెలిపారు. రైతుల విజ్ఞప్తిని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ సహకారంతో మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు.రైతుల ఇబ్బందులను తెలుసుకున్న మంత్రి సీతక్క వెంటనే స్పందించి, సాగునీటి సమస్యను పరిష్కరించేందుకు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి సమస్యను తీసుకెళ్లారని తెలిపారు. సంబంధిత అధికారులతో మాట్లాడి లక్నవరం సరస్సు నుంచి అవసరమైన నీటిని విడుదల చేయించారని పేర్కొన్నారు.దీంతో పంటలకు నీరు అందే పరిస్థితి ఏర్పడటంతో రైతుల్లో ఆనందం నెలకొంది. తమ పంటలను కాపాడుకునేందుకు కీలక సమయంలో సాగునీరు అందేలా చొరవ తీసుకున్న మంత్రి సీతక్కకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

**రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం**

కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందని పాలడుగు వెంకటకృష్ణ అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు క్రమంగా ప్రజలకు చేరుతున్నాయని పేర్కొన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను స్థానిక కాంగ్రెస్ నాయకులు ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తారని తెలిపారు.గోవిందరావుపేట మండల అభివృద్ధికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ సహకారంతో మంత్రి సీతక్క ఆధ్వర్యంలో పెద్దపీట వేస్తున్నామని ఆయన అన్నారు. ప్రజలు, రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు సాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.లక్నవరం నీటితో తమ పంటలకు ప్రయోజనం కలగనుండటంతో రైతులు హర్షం



వ్యక్తం చేశారు. సమస్యను పరిష్కరించిన మంత్రి సీతక్క, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పైడాకుల అశోక్, మండల కాంగ్రెస్ నాయకులకు రైతులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# వైద్య విద్యను అంతర్జాతీయ ప్రమాణాలకు తీసుకెళ్లాలి: డా. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఉపకులపతి డా. పులాల చంద్రశేఖర్



విజయవాడ:నిర్భయవార్త ప్రతినిధి : రాష్ట్రంలో వైద్య విద్యా ప్రమాణాలను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లడం, పరిశోధనలను ప్రోత్సహించడం, అత్యవసర వైద్య సేవలను బలోపేతం చేయడమే లక్ష్యంగా కీలక సంస్కరణలు చేపడుతున్నట్లు డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డా . పి.చంద్రశేఖర్ తెలిపారు.విజయవాడలోని డా. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఆవరణలోని సిల్వర్ జూబ్లీ హాల్‌లో మంగళవారం యూనివర్సిటీ వైస్‌చాన్సలర్ డా. పి. చంద్రశేఖర్, రాష్ట్ర ప్రభుత్వ వైద్య విద్యా సలహాదారు (ఎన్నారై) డా. లోకేష్. ఈదర, ప్రముఖ అనస్థీషియాలజిస్ట్ డా. కె.వి. రావు లతో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డా. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఉపకులపతి డా. పులాల చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ఇటీవల నిర్వహించిన సర్వేలు, ఎన్ఐఆర్ఎఫ్ (NIRF), న్యాక్ (NAAC) ర్యాంకింగ్స్‌లో రాష్ట్ర కళాశాలలు ఉత్తమ ప్రతిభ కనబరిచాయన్నారు. విశాఖపట్నంలోని ఆంధ్ర మెడికల్ కాలేజ్ (AMC) జాతీయ స్థాయిలో 3వ స్థానం, రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకోగా; గుంటూరు, కర్నూలు, అనంతపురం, తిరుపతి (SVMC) సహా ఆరు కళాశాలలు అత్యుత్తమ ర్యాంకులు సాధించాయన్నారు. విద్యార్థుల అధ్యయనం కోసం త్వరలోనే 'లెర్నింగ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్' (ూమీూ), కృత్రిమ మేధ (AI) ఆధారిత విద్యా విధానాన్ని యూనివర్శిటీలో అమలు చేస్తామన్నారు. ముందుగా ప్రభుత్వ కళాశాలల్లో, అనంతరం ప్రైవేట్ కళాశాలల్లో దీనిని అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. యూనివర్సిటీలో పారదర్శక పరీక్షా విధానంతో పాటు అకడమిక్స్, రీసెర్చ్ కార్యకలాపాలకు అత్యధిక ప్రాధాన్యతనిచ్చి వైద్య పరిశోధనలను ప్రోత్సహిస్తున్నామన్నారు.దేశంలో సగటు ఆయుర్దాయం 72 ఏళ్లకు పెరిగిన నేపథ్యంలో వయోవృద్ధుల సంరక్షణ కోసం 'జిరియాట్రిక్ మెడిసిన్' (Geriatric Medicine), 'ఫ్యామిలీ మెడిసిన్' విభాగాల విస్తరణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నామన్నారు. రోగుల ప్రాణాలను కాపాడటంలో కీలకమైన అత్యవసర విభాగాన్ని (Casualty/Emergency) బలోపేతం చేయడానికి, యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడానికి ఈ విద్యా సంవత్సరం నుంచి 19 ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 50 'బీఎస్సీ ఎమర్జెన్సీ మెడిసిన్' సీట్లను ప్రారంభిస్తున్నామన్నారు. ?రాష్ట్రంలో వైద్య రంగాన్ని మరింత ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని వైస్ చాన్సెలర్ తెలిపారు.ఎంబీబీఎస్ కౌన్సెలింగ్‌లో అభ్యర్థులకు మరింత వెసులుబాటుప్రతి దశలో కొత్త వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకునే అవకాశంఅభ్యర్థులు వీలైనన్ని ఎక్కువ కళాశాలలను ప్రాధాన్యత క్రమంలో ఎంపిక చేసుకోవాలి యూనివర్సిటీ రిజిస్ట్రార్ డా. టి. సాయి సుధీర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డా. టి. సాయి సుధీర్ మాట్లాడుతూ... 2026--27 విద్యా సంవత్సరానికి కన్వీనర్ కోటా కింద జరుగుతున్న ఎంబీబీఎస్ ప్రవేశాల ప్రక్రియపై యూనివర్సిటీ రిజిస్ట్రార్ డా. టి. సాయి సుధీర్ వివరాలు వెల్లడించారు. కన్వీనర్ కోటా ఎంబీబీఎస్ సీట్లకు సంబంధించి |˜CÙ--I కౌన్సెలింగ్ పూర్తయిందన్నారు. తుది సీట్ల కేటాయింపులను 2026 సెప్టెంబర్ 2న విడుదల చేయగా, కేటాయించిన కళాశాలల్లో సెప్టెంబర్ 7 సాయంత్రం 4 గంటల్లోపు అభ్యర్థులు రిపోర్ట్ చేయాలని సూచించారు. మొత్తం 4,581 సీట్లలో 4,321 సీట్లు కేటాయించగా, సీట్లు పొందిన అభ్యర్థుల్లో 4,231 మంది నిర్ణీత గడువులోపు తమకు కేటాయించిన కళాశాలల్లో రిపోర్ట్ చేశారు. మరో 90 మంది అభ్యర్థులు రిపోర్ట్ కాలేదన్నారు. ప్రస్తుతం |˜CÙ--II ఆలిండియా కోటా కౌన్సెలింగ్ సెప్టెంబర్ 3 నుంచి 11 వరకు కొనసాగుతోందన్నారు. ఆలిండియా కోటా కౌన్సెలింగ్ పూర్తయిన అనంతరం సెప్టెంబర్ 11 నాటికి స్టేట్ కోటా |˜CU--II కౌన్సెలింగ్ ప్రారంభించేందుకు తాత్కాలికంగా ప్రతిపాదించామన్నారు. ప్రతి దశలో కొత్త వెబ్ ఆప్షన్లకు అవకాశం ఉందన్నారు. సవరించిన కౌన్సెలింగ్ విధానం ప్రకారం ఫేజ్--××తో పాటు తదుపరి కౌన్సెలింగ్ దశల్లో కూడా అభ్యర్థులు తమకు నచ్చిన కళాశాలలకు కొత్తగా వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకునే అవకాశం ఉంటుంది. కొత్త ప్రభుత్వ ఉత్తర్వుల నిబంధనలకు అనుగుణంగా రూపొందించిన ఈ విధానం ద్వారా, గతంలో మాదిరిగా ఒకే దశలో ఇచ్చిన ఆప్షన్లకే పరిమితం కాకుండా, తదుపరి దశల్లో అందుబాటులోకి వచ్చే సీట్లు, కొత్త కళాశాలలు, సీట్ల పెంపుదల వంటి అవకాశాలను కూడా అభ్యర్థులు వినియోగించుకోవచ్చునన్నారు. జాతీయ వైద్య కమిషన్ (NMC) నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం కొత్తగా వీదీదూలో ప్రవేశం పొందిన విద్యార్థులకు సెప్టెంబర్ 15, 2026 నుంచి తరగతులు ప్రారంభం కానున్నాయన్నారు.అభ్యర్థులు తమకు నచ్చిన కళాశాలలను ఎంపిక మరియు ప్రాధాన్యత క్రమంలో వీలైనంత ఎక్కువ సంఖ్యలో, లేదా అందుబాటులో ఉన్న అన్ని కళాశాలలను ఆప్షన్లుగా నమోదు చేసుకోవాలని యూనివర్సిటీ సూచించింది. దీనివల్ల ఓపెన్ కేటగిరీలో సీటు పొందే అవకాశాలు మరింత పెరుగుతాయని తెలిపిందన్నారు. కేవలం పరిమిత సంఖ్యలో కళాశాలలను మాత్రమే ఆప్షన్లుగా ఎంచుకుంటే ఓపెన్ కేటగిరీలో సీటు పొందే అవకాశాలు తగ్గే అవకాశం ఉంటుందని యూనివర్సిటీ స్పష్టం చేసిందన్నారు. ఫేజ్--× కౌన్సెలింగ్‌లోని అనుభవాలు కూడా ఎక్కువ సంఖ్యలో ఆప్షన్లు ఇవ్వడం వల్ల కలిగే ప్రయోజనాలను స్పష్టంగా చూపించాయని పేర్కొన్నారు.రిజర్వేషన్ కేటగిరీ అభ్యర్థులకు కూడా ఓపెన్ కేటగిరీలో అవకాశాలు ఉన్నాయని, ఫేజ్--× కౌన్సెలింగ్‌లో పరిమిత సంఖ్యలో కళాశాలలను మాత్రమే ఆప్షన్లుగా ఎంచుకున్న కొందరు రిజర్వేషన్ కేటగిరీ అభ్యర్థులు తమకు నచ్చిన కళాశాలల్లో సంబంధిత రిజర్వేషన్ కేటగిరీ కింద సీట్లు పొందారు. దీజ-ూా కేటగిరీకి చెందిన ఒక అభ్యర్థి కేవలం ఒక కళాశాలను ఆప్షన్‌గా ఎంచుకుని, అదే కళాశాలలో రిజర్వేషన్ కేటగిరీ కింద సీటు పొందారన్నారు. దీజ-దీ కేటగిరీకి చెందిన ఒక అభ్యర్థి మూడు కళాశాలలను ఆప్షన్లుగా ఎంచుకుని, వాటిలో ఒక కళాశాలలో రిజర్వేషన్ కేటగిరీ కింద సీటు పొందారన్నారు. దీజ-ణ కేటగిరీకి చెందిన ఒక అభ్యర్థి ఆరు కళాశాలలను ఆప్షన్లుగా ఎంచుకుని, వాటిలో ఒక కళాశాలలో రిజర్వేషన్ కేటగిరీ కింద సీటు పొందారన్నారు. అదే సమయంలో, ఎక్కువ సంఖ్యలో కళాశాలలను ఆప్షన్లుగా ఎంచుకున్న కొందరు రిజర్వేషన్ కేటగిరీ అభ్యర్థులు ఓపెన్ కేటగిరీలో సీట్లు పొందారన్నారు. దీజ-ూా కేటగిరీకి చెందిన ఒక అభ్యర్థి 19 కళాశాలలను ఆప్షన్లుగా ఎంచుకుని ఓపెన్ కేటగిరీలో సీటు పొందారన్నారు. దీజ-దీ కేటగిరీకి చెందిన ఒక అభ్యర్థి 36 కళాశాలలను ఆప్షన్లుగా ఎంచుకుని ఓపెన్ కేటగిరీలో సీటు పొందారన్నారు. దీజ-ణ కేటగిరీకి చెందిన ఒక అభ్యర్థి 37 కళాశాలలను ఆప్షన్లుగా ఎంచుకుని ఓపెన్ కేటగిరీలో సీటు పొందారన్నారు. ఈ ఉదాహరణలు అభ్యర్థులు తమకు నచ్చిన కళాశాలలను ఎక్కువ సంఖ్యలో, తమ ప్రాధాన్యత క్రమంలో ఆప్షన్లుగా నమోదు చేసుకోవడం ద్వారా రిజర్వేషన్ కేటగిరీతో పాటు ఓపెన్ కేటగిరీలోనూ సీటు పొందే అవకాశాలను పెంచుకోవచ్చని స్పష్టం చేస్తున్నాయని యూనివర్సిటీ తెలిపారు.

**కౌన్సెలింగ్ విధానంలో మార్పులకు కారణం**

2025--26 విద్యా సంవత్సరంలో కౌన్సెలింగ్ సందర్భంగా ఎదురైన ఆచరణాత్మక సమస్యలను దృష్టిలో ఉంచుకుని కౌన్సెలింగ్ విధానంలో మార్పులు చేసినట్లు యూనివర్సిటీ రిజిస్ట్రార్ వివరించారు. 2025--26లో కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభమైన తర్వాత కూడా జాతీయ వైద్య కమిషన్ (చీవీజ) కొత్త మెడికల్ కాలేజీలకు అనుమతులు, అనుమతుల పునరుద్ధరణ, సీట్ల పెంపుదలకు అనుమతులు మంజూరు చేసిందన్నారు. దీంతో కౌన్సెలింగ్ ప్రారంభమైన తర్వాతి దశల్లో అదనపు సీట్లు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఈ అదనపు సీట్ల భర్తీ కోసం యూనివర్సిటీ కొత్త నోటిఫికేషన్లు జారీ చేసి, మరోసారి వెబ్ ఆప్షన్లు స్వీకరించాల్సి వచ్చిందన్నారు. గతంలో అమలులో ఉన్న ఒకే దశలో ఆప్షన్ల నమోదు విధానంతో ఈ ప్రక్రియలో ఆచరణాత్మక ఇబ్బందులు ఏర్పడ్డాయన్నారు. అదేవిధంగా, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మధ్యంతర పరిశీలనల్లో అభ్యర్థి అందుబాటులో ఉన్న అన్ని కళాశాలలను ఆప్షన్లుగా ఎంచుకోకపోయినా కౌన్సెలింగ్‌లో పాల్గొనే అవకాశం కల్పించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. పొరుగు రాష్ట్రం తెలంగాణలోనూ ఇలాంటి విధానాన్ని నిలిపివేసి, ప్రతి కౌన్సెలింగ్ దశలో కొత్తగా వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకునే అవకాశం కల్పించిన అనుభవాన్ని కూడా పరిగణనలోకి తీసుకున్నట్లు యూనివర్సిటీ తెలిపిందన్నారు.

**G.O. No.102 శీట 2026 తో మరింత వెసులుబాటు**

ఈ నేపథ్యంలో G.O. No.102 శీట 2026 అమల్లోకి వచ్చిందని యూనివర్సిటీ తెలిపిందన్నారు. ఈ ప్రభుత్వ ఉత్తర్వుతో కౌన్సెలింగ్ ప్రక్రియలో అభ్యర్థులకు మరింత వెసులుబాటు, అవకాశాలు కల్పించబడ్డాయన్నారు. సవరించిన విధానం ప్రకారం అభ్యర్థులు అందుబాటులో ఉన్న అన్ని కళాశాలలను తప్పనిసరిగా ఆప్షన్లుగా ఎంచుకోవాల్సిన అవసరం లేదు. తమకు నచ్చిన, తమ ప్రాధాన్యతకు అనుగుణమైన ఎన్ని కళాశాలలనైనా ఆప్షన్లుగా ఎంచుకునే అవకాశం కల్పించారన్నారు.తదుపరి కౌన్సెలింగ్ దశల్లో కొత్తగా వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకునే అవకాశం కూడా ఉంటుందన్నారు. దీంతో కౌన్సెలింగ్ సమయంలో కొత్త మెడికల్ కాలేజీలకు అనుమతులు రావడం, అనుమతుల పునరుద్ధరణ, సీట్ల పెంపుదల లేదా ఇతర కారణాలతో అదనపు సీట్లు అందుబాటులోకి వస్తే వాటిని కూడా అభ్యర్థులు పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉంటుందన్నారు. అభ్యర్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, సవరించిన కౌన్సెలింగ్ విధానం మరింత సరళమైనది, పారదర్శకమైనది, అభ్యర్థులకు అనుకూలమైనదిగా ఉండటంతో పాటు గత కౌన్సెలింగ్ ప్రక్రియల్లో ఎదురైన ఆచరణాత్మక సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా రూపొందించబడిందని యూనివర్సిటీ రిజిస్ట్రార్ తెలిపారు. అభ్యర్థులందరూ తమ కళాశాల ప్రాధాన్యతలను జాగ్రత్తగా పరిశీలించి, తమకు నచ్చిన కళాశాలలను వీలైనంత ఎక్కువ సంఖ్యలో ప్రాధాన్యత క్రమంలో ఆప్షన్లుగా నమోదు చేసుకుని, సవరించిన కౌన్సెలింగ్ విధానం ద్వారా అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని యూనివర్సిటీ రిజిస్ట్రార్ విజ్ఞప్తి చేసారు. రాష్ట్ర ప్రభుత్వ వైద్య విద్యా సలహాదారు (ఎన్నారై) డా. లోకేష్. ఈదర మాట్లాడుతూ, రాష్ట్రంలో వైద్య విద్యా ప్రమాణాలను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యమన్నారు. 2047 వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా ప్రతి కుటుంబానికి ఫ్యామిలీ మెడిసిన్ వైద్యుడి సేవలు అందేలా చర్యలు అవసరమన్నారు. ప్రస్తుతం ఎంబీబీఎస్, పీజీ సీట్ల మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించడంతో పాటు, ఆధునిక లెర్నింగ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ూమీూ), 100 శాతం వీజూ ఆధారిత అసెస్‌మెంట్ విధానాన్ని అమలు చేయాలని సూచించారు.

బోధనా సిబ్బందికి అంతర్జాతీయ స్థాయి శిక్షణ, వైద్య పరిశోధనలకు మరింత ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.ప్రముఖ అనస్థీషియాలజిస్ట్, పెయిన్ స్పెషలిస్ట్ డా. కె. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ , విద్య, పరిశోధనల సమన్వయంతోనే కొత్త ఆవిష్కరణలు సాధ్యమవుతాయని అన్నారు. వైద్యరంగంలో ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ భారతీయులు ప్రపంచస్థాయి ఆవిష్కరణలు చేయాలని ఆకాంక్షించారు. సరైన విద్య, పరిశోధన, ఆలోచనలకు ప్రోత్సాహం కల్పిస్తే వైద్య రంగంలో భారత్ మరింత ముందంజ వేయగలదన్నారు.

## ఆటో కార్మికుల వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు

### చేయాలని కోరుతూ కార్మికుల ధర్నా!



తాడేపల్లిగూడెం, సెప్టెంబర్ 8:నిర్భయవార్త ప్రతినిధి :ఆటో కార్మికులకు, మోటార్ ట్రాన్స్ పోర్ట్ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని కోరుతూ అనుబంధం మినీ ట్రక్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలో మినీ ట్రక్కుల ర్యాలీ నిర్వహించారు. ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఆంధ్రప్రదేశ్ ఆటో అండ్ మోటార్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ యూనియన్, ఏఐటియుసి పిలుపు మేరకు ఈ కార్యక్రమం నిర్వహించారు.హౌసింగ్ బోర్డు సెంటర్ నుండి ప్రారంభమైన మినీ ట్రక్కుల ర్యాలీ గొల్లగూడెం సెంటర్ , ఆర్టీసీ డిపో , చెక్ పోస్ట్ సెంటర్ మీదుగా ఆర్డీవో కార్యాలయానికి చేరింది. అనంతరం ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి. సోమసుందర్ మాట్లాడుతూ ఆటో, మోటారు ట్రాన్స్ పోర్ట్ కార్మికులు, అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమం కోసం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేస్తామని ఎన్నికల ప్రణాళికలో కూటమి నేతలు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు దాటినా వెల్ఫేర్ బోర్డు గురించి ఇంతవరకూ కనీస ప్రస్తావన కూడా రాకపోవడం విచారకరమని, ఇచ్చిన హామీని గుర్తు చేయడానికి రాష్ట్రవ్యాప్త ధర్నాలు చేయాల్సి వచ్చిందని డి. సోమసుందర్ అన్నారు. వాహనమిత్ర పథకాన్ని మినీ ట్రక్కులు, నాలుగు చక్రాల చిన్న రవాణా వాహనాల డ్రైవర్లకు కూడా వర్తింప చేయాలని కోరారు.ఎఐటియుసి ఏరియా సమితి అధ్యక్షుడు ఓసూరి వీర్రాజు మాట్లాడుతూ బడా పారిశ్రామికవేత్తల వేలకోట్ల రూపాయల బ్యాంకు రుణాలను అడ్డగోలుగా మాఫీ చేస్తున్న ప్రభుత్వాలు కార్మికులకోసం కొద్దిపాటి మొత్తాలు ఖర్చు చేయడానికి సైతం ముందుకు రాకపోవడం అన్యాయమన్నారు! బ్యాంకు రుణాల, ఫైనాన్సు సంస్థల అప్పులతో మోటారు ట్రాన్స్ పోర్ట్ కార్మికుల జీవితాలు దుర్భరంగా ఉన్నాయన్నారు. వారికి ప్రమాద బీమా, వాహనమిత్ర అమలు చేయాలని డిమాండ్ చేశారు. రవాణా, పోలీసు శాఖలు తమ టార్గెట్ల



కోసమే విచ్చలవిడిగా అధిక మొత్తాలలో చలానాలు విధిస్తూ డ్రైవర్లను వేధిస్తున్నాయనీ, వేధింపులను విరమించు కోని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వీర్రాజు హెచ్చరించారు. ఎఐటియుసి ఏరియా సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కళింగ లక్ష్మణరావు మాట్లాడుతూ లక్షలాది బడుగు బలహీన వర్గాల కుటుంబాలకు ఉపాధి కల్పిస్తున్న ఆటో,మోటారు ట్రాన్స్ పోర్ట్ రంగాల కార్మికులకు ప్రభుత్వం అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం మాత్రం విచ్చల విడిగా చలనాలు విధిస్తూ డ్రైవర్లను వేధిస్తున్నదని అన్నారు. అనుబంధం మినీ ట్రక్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ సీనియర్ నాయకులు కర్రి వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ ఆటో మినీ ట్రక్కుల కార్మికులు కిరాయిలు లేక, డీజల్ రేట్లు పెరిగిపోయి, ప్రభుత్వ సహాయం లేక ఇబ్బందులు పడుతున్నారని, తమను ఆదుకునేందుకు తగిన పథకాన్ని అమలు చేయాలని కోరారు.అనంతరం ఆర్డీవో కార్యాలయం పరిపాలనాధికారి కి తమ సమస్యలపై వినతిపత్రం అందచేశారు.ధర్నా కార్యక్రమానికి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాడికొండ శ్రీనివాసరావు, పట్టణ కార్యదర్శి కొడమంచిలి చంద్రరావు, ఉప్పాటి నాగరాజు తదితరులు మద్దతు తెలిపారు.అనుబంధం మినీ ట్రక్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు సత్తిశెట్టి అప్పలరాజు, కార్యదర్శి సారిపల్లి అప్పన్న, యూనియన్ నాయకులు కర్రి వెంకట సత్యనారాయణ, వాసంశెట్టి సాయిబాబా, బుంగా రామ్మోహన్, నూజెళ్ల నాగేంద్రకుమార్, చిట్టాల శ్రీనివాసరావు, జామిశెట్టి వెంకటేశ్వరరావు, ఆకుల సాల్మన్ చక్రవర్తి, బనికేల శ్రీను, బడేటి సూర్యచంద్రరావు, గుండాబత్తుల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు .

## నేత్రదానం గొప్ప వరం

### పుట్టగుంట సతీష్ కుమార్



విజయవాడ, సెప్టెంబర్ 8: నిర్భయవార్త ప్రతినిధి :నేత్రదానం ద్వారా అంధుల జీవితాల్లో వెలుగులు నింపవచ్చని, మరణానంతరం ఒక వ్యక్తి దానం చేసే నేత్రాలు ఇద్దరు కార్నియా అంధత్వంతో బాధపడుతున్న వారికి చూపును ప్రసాదించేందుకు దోహదపడతాయని పూర్వ లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ పుట్టగుంట వెంకట సతీష్ కుమార్ అన్నారు. స్వేచ్ఛ గోరా ఐ బ్యాంక్ ఆధ్వర్యంలో నిర్వహించిన 41వ నేత్రదాన ప్రచార పక్షోత్సవాల ముగింపు సభ మంగళవారం విజయవాడ నాస్తిక కేంద్రంలోని ఏసీ కాన్ఫరెన్స్ హాల్లో జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న సతీష్ కుమార్ మాట్లాడుతూ, స్వేచ్ఛ గోరా ఐ బ్యాంక్ ఇప్పటివరకు 892 మంది అంధులకు చూపును అందించి, ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించడం ప్రశంసనీయమన్నారు. నేత్రదానంపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించేందుకు స్వచ్ఛంద సంస్థలు, విద్యాసంస్థలు, యువత, సేవా సంస్థలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. నేత్రదాన ఉద్యమాన్ని మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు.సభకు అధ్యక్షత వహించిన వాసవ్య మహిళా మండలి అధ్యక్షురాలు డాక్టర్ బి. కీర్తి మాట్లాడుతూ, నేత్రదానం మరణానంతరం కూడా మరొకరి జీవితంలో వెలుగులు నింపే అత్యున్నత మానవతా సేవ అని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం నేత్రదానంపై అవగాహన పెంచుకుని, కుటుంబ సభ్యులను కూడా ఈ మహత్తర కార్యక్రమంలో భాగస్వాములను చేయాలని పిలుపునిచ్చారు.గౌరవ అతిథిగా పాల్గొన్న అదనపు ఎస్పీ రాజీవ్ కుమార్ మాట్లాడుతూ, నేత్రదానం పట్ల ప్రజల్లో సానుకూల దృక్పథాన్ని పెంపొందించడంలో ఇటువంటి అవగాహన కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. యువత పెద్ద సంఖ్యలో నేత్రదాన ఉద్యమంలో భాగస్వాములై సమాజంలో సేవాభావాన్ని పెంపొందించాలని కోరారు.స్వేచ్ఛ గోరా ఐ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ జె. సమరం నేత్రదాన ప్రచార పక్షోత్సవాల్లో నిర్వహించిన కార్యక్రమాలను వివరించారు. నేత్రదానంపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించడంతో పాటు, మరణానంతరం నేత్రదానం ద్వారా అంధులకు చూపును అందించవచ్చనే సందేశాన్ని విస్తృతంగా ప్రచారం చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులకు నేత్రదానంపై నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

## ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ , రాష్ట్ర శాఖ ఎన్నికల అధికారి:

### పి.వి.కృష్ణా రావు,

విజయవాడ: నిర్భయవార్త ప్రతినిధి : ఆంధ్ర ప్రదేశ్ రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్, అమరావతి రాష్ట్ర సంఘ కార్యవర్గ పదవీకాలం మూడు సంవత్సరము లు 29-09-2026 కు పూర్తి అవుతున్నందున , ఇప్పటికే 26 జిల్లాలు ఎన్నికలు పూర్తి అయినందున 2026-2029 కాలమునకు రాష్ట్ర శాఖ కు నూతన రాష్ట్ర కార్యవర్గం ఏర్పాటు చేయుటకు గాను రాష్ట్ర సంఘము ఎన్నికల అధికారిగా నియమించబడిన శ్రీ/ూ. కృష్ణ రావు, మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు సహాయ ఎన్నికల అధికారిగా శ్రీ జు. ఫణి కుమార్, గెజిటెడ్ సూపరింటెండెంట్ జజూూ కార్యాలయం వారిని ఇరువురిని నియమించినందున, సదరు ఎన్నికల అధికారి గారు ది.04-09-2026 న ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసి యున్నారు.ఈ నోటిఫికేషన్ ప్రకారం ప్రెసిడెంట్ పోస్ట్ -1, అసోసియేట్ ప్రెసిడెంట్ -1, వైస్ ప్రెసిడెంట్లు -8, జనరల్ సెక్రెటరీ -1, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రెటరీ -2, సెక్రటరీలు-8, ఆర్గనైజింగ్ సెక్రెటరీలు -8, ట్రెజరర్ -1, వెరసి 30 మందిని రాష్ట్ర కార్యవర్గం లోకి ఎన్నిక ద్వారా ఎన్నికల తేదీ రోజు ఎన్నుకొనటం జరుగును. ది 20-09-2026 ఆదివారం విజయవాడ లో గల రెవెన్యూ భవన్ నందు ఎన్నికల ప్రక్రియ జరుగును. ఆ రోజు ఉదయము గం. 10.30 గంటలకు నామినేషన్ పత్రాల జారీతో మొదలు అయి, నామినేషన్ల స్వీకరణ, నామినేషన్ల పరిశీలన, నామినేషన్ల జాబితా ప్రచురణ, నామినేషన్ల ఉపసంహరణ, మద్యాహ్నం 1.30 కి ఎన్నికలలో పోటీచేయు అభ్యర్థుల జాబితా ప్రకటన, ఎన్నికలలో పోటీ వున్నచో సాయంత్రము 4.00 గంటలనుండి ఎన్నికలు నిర్వహణ మరియు ఆదే రోజు ఎన్నికల ఫలితాల ప్రకటన, అదే రోజు నిర్వహించబోయే రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో ప్రమాణ స్వీకారం ఉంటుంది అని ఎన్నికల అధికారి శ్రీ/ూ ఎ కృష్ణా రావు గారు ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటన ద్వారా తెలియజేసి ఉన్నారు.

# మోదీ పాలనకు అంతిమ ఘడియలు

## ట్రంప్ దురహంకార చర్యలతో ప్రత్యక్ష నరకంలో క్యూబా ప్రజలు
## అప్పుల్లో జగన్‌ను మించిన చంద్రబాబు
## డిసెంబర్‌లో 'జైల్ భరో'
## మీట్ ప్రెస్‌లో సీపీఐ రామకృష్ణ




విజయఎనిర్భయవార్త ప్రతినిధి :అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దురహంకార చర్యలు, ఆంక్షల కారణంగా క్యూబా ప్రజలు ప్రత్యక్ష నరకం చూస్తున్నారని సీపీఐ జాతీయ కార్యదర్శి కె. రామకృష్ణ విమర్శించారు. అమెరికా ఎన్ని ఆంక్షలు విధించినా, క్యూబా ప్రజలు లొంగకుండా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడుతున్నారని అన్నారు. క్యూబా రాజధాని హవానాలో ఇటీవల జరిగిన 24వ అంతర్జాతీయ కమ్యూనిస్టు, కార్మిక పార్టీల సమావేశానికి హాజరైన రామకృష్ణతో మంగళవారం విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో 'మీట్ ది ప్రెస్' కార్యక్రమం నిర్వహించారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు కంచల జయరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రామకృష్ణ అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్ర రాజకీయాలపై మాట్లాడారు. అమెరికాకు అత్యంత సమీపంలో ఉన్న క్యూబాను ఎలాగైనా తన ఆధీనంలోకి తెచ్చుకోవాలనే ఉద్దేశంతో అమెరికా అనేక ఆంక్షలు విధిస్తోందని రామకృష్ణ ఆరోపించారు. క్యూబాలో విద్యుత్, నీరు, రవాణా, మందులు వంటి కనీస సౌకర్యాల కొరత తీవ్రంగా ఉందన్నారు. ముఖ్యంగా క్యాన్సర్ బాధితులు అవసరమైన మందులు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. క్యూబాకు ఇతర దేశాల నుంచి సహాయ సహకారాలు అందకుండా అమెరికా ఆంక్షలు విధించిందని విమర్శించారు. సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో సేకరించిన మందులను క్యూబాకు అందజేశామని చెప్పారు. 66 ఏళ్లుగా అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా క్యూబా పోరాడుతోందని, ఎన్నో కష్టాలు ఎదురైనా అమెరికాకు లొంగకుండా నిలబడటం అభినందనీయమని రామకృష్ణ అన్నారు. తాజాగా అమెరికా ఆంక్షలను పక్కనపెట్టి రష్యా నుంచి చమురు తరలించేందుకు చర్యలు చేపట్టడం శుభపరిణామమన్నారు. దేశ రాజకీయాలపై మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి పెరుగుతోందని రామకృష్ణ అన్నారు. 12 ఏళ్ల కేంద్ర ప్రభుత్వ పాలనలో నిరుద్యోగ సమస్య, ఇతర ప్రజల దైనందిన సమస్యలు ఏ ఒక్కటీ పరిష్కారం కాలేదని విమర్శించారు. 2014 ఎన్నికల సమయంలో ఇచ్చిన ధరల నియంత్రణ, ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు, అవినీతి నిర్మూలన, విదేశాల్లోని నల్లధనం వెనక్కి తీసుకురావడం వంటి హామీలు అమలుకు నోచుకోలేదన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు భారీగా పెరగడంతో సామాన్య ప్రజలపై భారం పడిందని, నిరుద్యోగం పెరగడంతో యువతలో అసంతృప్తి నెలకొందని చెప్పారు. ఇందుకు ఇటీవల ఢిల్లీలో జరిగిన జెన్ జీ ఉద్యమంలో వెల్లువెత్తిన ప్రజాగ్రహమే నిదర్శనంగా పేర్కొన్నారు. అవినీతిని నిర్మూలిస్తామని అధికారంలోకి వచ్చిన బీజేపీ, అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న నేతలను తమ పార్టీలో చేర్చుకుని రక్షణ కల్పిస్తోందని రామకృష్ణ ఆరోపించారు. ఎన్నికల వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం పెంచేందుకు బ్యాలెట్ పేపర్ విధానాన్ని పునరుద్ధరించాలని, ఎన్నికల కమిషన్ పూర్తిగా నిష్పక్షపాతంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ విలువలు, లౌకికవాదం దెబ్బతింటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్‌ఎస్‌ఎస్ అధినేత మోహన్ భగవత్ విదేశాల్లో ఒక రకంగా, దేశంలో మరో రకంగా మాట్లాడుతున్నారని రామకృష్ణ విమర్శించారు. న్యూయార్క్‌లో మత సామరస్యంపై మాట్లాడుతున్న భగవత్ దేశంలో మైనార్టీలపై జరుగుతున్న ఘటనలపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. దేశంలో చర్చిలపై దాడులు జరుగుతున్నాయని, మణిపూర్‌లో రెండున్నరేళ్లుగా హింస కొనసాగుతున్నప్పటికీ చర్చిలు, పాస్టర్లు, మహిళలపై జరుగుతున్న దాడులపై భగవత్ స్పందించలేదని ఆరోపించారు. దేశవ్యాప్తంగా ముస్లింలు, ఇతర మైనార్టీ వర్గాలు అభద్రతా భావంతో జీవించాల్సిన పరిస్థితి ఏర్పడిందని రామకృష్ణ అన్నారు. చట్టసభల్లో ముస్లింలకు తగిన ప్రాతినిధ్యం కల్పించడం లేదని విమర్శించారు. మతాల మధ్య చిచ్చుపెట్టి, మైనార్టీలను భయభ్రాంతులకు గురిచేసే విధానాలను కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తోందని ఆరోపించారు. దేశంలో మత ఆధిపత్యాన్ని పెంచే ప్రయత్నాలు జరుగుతున్నాయని మండిపడ్డారు. రూపాయి విలువ పతనం, డాలర్ విలువ పెరుగుదల, జీడీపీపై కేంద్ర ప్రభుత్వం చెబుతున్న గణాంకాలు తదితర అంశాలపై కూడా రామకృష్ణ విమర్శలు చేశారు. పెట్రోల్, డీజిల్‌తో పాటు నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోయాయని, రైతులు ఇప్పటికీ ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు. ప్రభుత్వ వ్యవస్థలన్నింటినీ కేంద్రం తన గుప్పిట్లో పెట్టుకుని పాలన సాగిస్తోందని ఆరోపించారు. 'సర్' పేరుతో లక్షలాది ఓట్లను తొలగించే చర్యలను ఖండిస్తున్నామని, దీనిపై పోరాటం చేస్తామని తెలిపారు. ఎన్డీయే ప్రభుత్వానికి అంతిమ ఘడియలు ప్రారంభమయ్యాయని రామకృష్ణ వ్యాఖ్యానించారు. ప్రజల్లో మరింత చైతన్యం తీసుకురావడంతో పాటు కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా డిసెంబర్ 1, 2, 3 తేదీల్లో దేశవ్యాప్తంగా 'జైల్ భరో' కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అక్టోబర్ 2న గాంధీ జయంతిని మత సామరస్య దినంగా నిర్వహిస్తామని వెల్లడించారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగ పరిరక్షణను బలోపేతం చేయడమే లక్ష్యంగా సీపీఐ, ఇతర వామపక్ష, లౌకిక ప్రజాతంత్ర శక్తులతో కలిసి కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వంపై కూడా రామకృష్ణ తీవ్ర విమర్శలు చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వైఎస్ జగన్ రాష్ట్రాన్ని అప్పులపాలు చేస్తున్నారని విమర్శించిన సీఎం చంద్రబాబు నాయుడు, అధికారంలోకి వచ్చిన తర్వాత అదే విధానాన్ని కొనసాగిస్తున్నారని ఆరోపించారు. జగన్ ఐదేళ్లలో చేసిన అప్పులను చంద్రబాబు ప్రభుత్వం రెండేళ్లలోనే అధిగమించిందని అన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ అని చెప్పుకుంటున్న చంద్రబాబు, కేంద్రంలో ఉన్న పలుకుబడితో అప్పులు చేయడం మినహా రాష్ట్రానికి అదనంగా చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రైతాంగం తీవ్ర అసంతృప్తితో ఉందని రామకృష్ణ అన్నారు. 300కుపైగా మండలాల్లో కరువు పరిస్థితులు నెలకొన్నాయని, అయినప్పటికీ ప్రభుత్వం ఇప్పటివరకు కరువు మండలాలను ప్రకటించలేదని విమర్శించారు. తక్షణమే కరువు మండలాలను ప్రకటించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఓటర్ల జాబితా నుంచి పేర్ల తొలగింపు చర్యలను వ్యతిరేకిస్తూ పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలు రాజకీయాలకు అతీతంగా జరుగుతాయని, గ్రామాభివృద్ధిని కోరుకునే అభ్యర్థులకు తమ పార్టీ మద్దతు ఇస్తుందని రామకృష్ణ చెప్పారు. అనంతరం మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే విజయవాడ యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు చావా రవి, దారం వెంకటేశ్వరరావు, ఐజేయూ సభ్యుడు షేక్ బాబు, సామ్నా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైజ్ వేదికపై రైజింగ్ ఏఐ స్టార్ మహిళలు: జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ





విజయవాడ:నిర్భయవార్త ప్రతినిధి :గ్రామీణ స్వయం సహాయక సంఘాల మహిళల్లో దాగిఉన్న కళాత్మక ప్రతిభకు ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను జోడించి, వారిని విజయవంతమైన పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో గుంటుపల్లిలోని రైజ్ కేంద్రంలో ఏఐ 4 అష్యూర్ కార్యక్రమాన్ని ప్రారంభించామని.. దీనిద్వారా తొలి విడతగా 31 మంది విజయవంతంగా శిక్షణ పూర్తిచేసుకున్నారని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమం పీ4 స్ఫూర్తితో మార్గదర్శిగా ముందుకొచ్చిన సింటిల్లా డిజిటల్ అకాడమీ సీఈవో కెంబూరు సతీష్ కుమార్ సహకారంతో 45 రోజుల శిక్షణ కార్యక్రమాన్ని పూర్తిచేసుకున్న 31 మందికి మంగళవారం ఇబ్రహీంపట్నం మండలం, గుంటుపల్లి రైజ్ కేంద్రంలో సర్టిఫికెట్లు, ఆఫర్ లెటర్లను అందించే కార్యక్రమం జరిగింది. ఆన్‌లైన్ విధానంతో పాటు హైదరాబాద్‌లో ఆఫ్‌లైన్‌లో శిక్షణ పూర్తిచేసుకున్న మహిళల్లో నలుగురికి సినిమాటిక్ ఏఐ విభాగంలో హైదరాబాద్‌లో ఫుల్‌టైమ్ ఉద్యోగాలు లభించగా మిగిలిన వారికి ఫ్రీలాన్స్, వర్క్ ఫ్రమ్ హోమ్ అవకాశాలు లభించాయి. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఏఐ వంటి ఆధునిక సాంకేతిక రంగాల్లో మహిళలు సాధిస్తున్న పురోగతిని కలెక్టర్ అభినందిస్తూ, ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఒక కుటుంబం--ఒక పారిశ్రామికవేత్త లక్ష్యానికి అనుగుణంగా మహిళల్లో నైపుణ్యం, ఆత్మవిశ్వాసం, ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు రైజ్ ద్వారా నిరంతర చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఏఐ కంటెంట్ క్రియేషన్, ఏఐ ఇమేజ్ జనరేషన్, ఏఐ వీడియో క్రియేషన్, ఏఐ వాయిస్ అండ్ ఆడియో, సోషల్ మీడియా మార్కెటింగ్, ప్రాంప్ట్ ఇంజనీరింగ్ తదితర నైపుణ్యాలను శిక్షణలో నేర్పించడం జరిగిందన్నారు. ఓ అంచనా ప్రకారం ఇలాంటి నైపుణ్యాలు అవసరమైన ఉద్యోగాలకు సంబంధించి లక్షలాది ఖాళీలు ప్రస్తుతం భారత్‌లో అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. వీటిని అందిపుచ్చుకోవాలంటే ఎప్పటికప్పుడు నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటూ ముందుకెళ్లాలన్నారు. సృజనాత్మకత, ఆలోచనలు, నైపుణ్యాలు, కళలు, డిజిటల్ కంటెంట్ ద్వారా ఆర్థిక విలువను సృష్టించే ఆరెంజ్ ఎకానమీలో ఎన్‌టీఆర్ జిల్లాను నెం.1గా నిలిపేందుకు చేస్తున్న కృషిలో భాగంగా రైజ్ కేంద్రం ద్వారా వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కలెక్టరేట్‌లో ప్రత్యేకంగా కంటెంట్ క్రియేట్ ల్యాబ్‌ను కూడా అందుబాటులో ఉంచామని.. దీన్ని ఔత్సాహికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యాలకు అనుగుణంగా సమష్టిగా అడుగులు వేస్తున్నామని.. గౌరవ ముఖ్యమంత్రి, గౌరవ ఉప ముఖ్యమంత్రి, గౌరవ ఐటీ శాఖ మంత్రివర్యుల దిశానిర్దేశానికి అనుగుణంగా చొరవ చూపుతున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఇంతమంచి కార్యక్రమంలో భాగస్వాములైన సింటిల్లా డిజిటల్ అకాడమీ సతీష్ కుమార్‌కు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆశల ఉషోదయానికి సరైన వేదిక రైజ్: కె.సతీష్ కుమార్, సింటిల్లా డిజిటల్ అకాడమీగ్రామీణ మహిళల్లో ఉన్న ప్రతిభ, సృజనాత్మకత, ఆలోచనలకు ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను జోడించి, వాటిని ఉపాధి అవకాశాలను విస్తృతం చేసేందుకు రైజ్ ఎంతగానో దోహదపడుతోందని సింటిల్లా సీఈవో కె.సతీష్ కుమార్ అన్నారు.

# స్వచ్ఛ గ్రామాలతోనే స్వర్ణాంధ్ర సాధ్యం: జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

## ప్లాస్టిక్‌కు దూరంగా.. పరిశుభ్రతకు చేరువగా ముందడుగు వేయాలి










విజయవాడ: నిర్భయవార్త ప్రతినిధి :స్వచ్ఛమైన గ్రామాల నిర్మాణంతోనే స్వర్ణాంధ్ర లక్ష్యం సాకారమవుతుందని.. ప్రతిఒక్కరూ పరిశుభ్రతను సామాజిక బాధ్యతగా భావించి భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు.ఇబ్రహీంపట్నం మండలం జూపూడి గ్రామంలో మంగళవారం జిల్లా పంచాయతీ కార్యాలయం ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర--స్వచ్ఛాంధ్ర అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పాల్గొని గ్రామంలో నిర్వహించిన అవగాహన ర్యాలీలో ప్రజలు, అధికారులు, సిబ్బందితో కలిసి నడిచారు. స్వచ్ఛతా ర్యాలీలో భాగంగా ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించాలి.. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలి.. చెత్తను సక్రమంగా నిర్వహించాలి అంటూ సందేశాలు ఇచ్చే ప్లకార్డులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామంలో ఉత్పత్తి అయ్యే చెత్తను సక్రమంగా వేరుచేసి నిర్వహించడం ద్వారా చెత్త నుంచి సంపదను సృష్టించవచ్చని పేర్కొన్నారు. చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాన్ని సందర్శించిన ఆయన, అక్కడ మొక్కలు నాటారు. గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ, వ్యర్థాల సేకరణ, వేరు చేయడం, పునర్వినియోగం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టిసారించాలని అధికారులను ఆదేశించారు. ఇంటి నుంచే చెత్తను వేరు చేయడం ద్వారా పారిశుద్ధ్య నిర్వహణ మరింత సమర్థవంతంగా మారుతుందని చెప్పారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ కవర్లకు బదులుగా జ్యూట్, క్లాత్ బ్యాగులు వంటి పర్యావరణహిత ప్రత్యామ్నాయాలను వినియోగించాలని సూచించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ప్రతి పౌరుడి బాధ్యతగా గుర్తించి, గ్రామాన్ని ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు సహకరించాలని కలెక్టర్ కోరారు. పరిశుభ్రత అనేది కేవలం ప్రభుత్వ శాఖల బాధ్యత కాదని, ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛమైన గ్రామాలను నిర్మించగలమని కలెక్టర్ తెలిపారు. ఇంటి పరిశుభ్రత నుంచి గ్రామ పరిశుభ్రత.. గ్రామ పరిశుభ్రత నుంచి ఆరోగ్యకరమైన సమాజం.. ఆరోగ్యకరమైన సమాజం నుంచి స్వర్ణాంధ్ర దిశగా ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని కలెక్టర్ లక్ష్మీశ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డీపీవో టి.సీతామహాలక్ష్మి, ఎంపీడీవో శకుంతుల, డీఎల్‌పీవో రాఘవన్, డిప్యూటీ ఎంపీడీవో మనోజ్, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


# 'అక్షరాంధ్ర' కార్యక్రమంతో NTR జిల్లాను శతశాతం అక్షరాస్యత సాధించిన జిల్లాగా తీర్చిదిద్దుతాం:జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ


విజయవాడనిర్భయవార్త ప్రతినిధి :: సెప్టెంబర్ 08,2026.:జిల్లాను శతశాతం అక్షరాస్యత సాధించిన జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా జిల్లా యంత్రాంగం, విద్యాశాఖ, సంబంధిత శాఖలు సమన్వయంతో కృషి చేస్తున్నాయని జిల్లా కలెక్టర్ తెలిపారు.జిల్లా వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో మంగళవారం విజయవాడ కె.బి.ఎన్. కళాశాలలో 60వ అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సామూహిక వందేమాతరం గీతాలాపనతో కార్యక్రమం ప్రారంభమైంది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ, అక్షరాస్యత అనేది కేవలం చదవడం, రాయడం నేర్చుకోవడమే కాకుండా వ్యక్తి సామాజిక, ఆర్థిక, సాంకేతిక అభివృద్ధికి కీలకమైన సాధనమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికీ అక్షరాస్యత అందేలా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. 'అక్షరాంధ్ర' కార్యక్రమంలో భాగంగా 2025--26 సంవత్సరానికి 97,047 మందిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దే లక్ష్యాన్ని నిర్దేశించగా, 96,686 మందిని అక్షరాస్యులుగా తీర్చిదిద్ది 99 శాతం అక్షరాస్యతను సాధించినట్లు కలెక్టర్ వెల్లడించారు. 2026--27 సంవత్సరానికి సంబంధించి 88,890 మంది నమోదు లక్ష్యాన్ని పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. మిగిలిన వారిని కూడా అక్షరాస్యులుగా తీర్చిదిద్ది జిల్లాను శతశాతం అక్షరాస్యత దిశగా తీసుకెళ్లేందుకు నిరంతర కృషి కొనసాగుతుందని పేర్కొన్నారు. అక్షరాస్యత కార్యక్రమాల అమలులో క్షేత్రస్థాయి సిబ్బంది, విద్యాశాఖ, వయోజన విద్యా విభాగం, స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, సమాజంలోని వివిధ వర్గాల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని కలెక్టర్ అన్నారు. ప్రస్తుత సాంకేతిక యుగంలో సాధారణ అక్షరాస్యతతో పాటు డిజిటల్ అక్షరాస్యత కూడా ప్రతి ఒక్కరికీ అవసరమని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.






ప్రభుత్వ సంక్షేమ పథకాలు, డిజిటల్ సేవలు, ఆన్‌లైన్ లావాదేవీలు, సమాచార సాంకేతికతను సద్వినియోగం చేసుకునేందుకు డిజిటల్ పరిజ్ఞానం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రతి కుటుంబంలో కనీసం ఒకరు డిజిటల్ పరిజ్ఞానం కలిగి ఉండేలా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. "అక్షరాస్యత ప్రాముఖ్యత -- ప్రతి ఒక్కరి బాధ్యత" అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు, అలాగే "డిజిటల్ యుగంలో డిజిటల్ అక్షరాస్యత" అనే అంశంపై నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో విజేతలకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. విజేత విద్యార్థులను అభినందించిన కలెక్టర్, అక్షరాస్యత ప్రాముఖ్యతను సమాజంలో విస్తృతంగా ప్రచారం చేయడంలో విద్యార్థులు కూడా భాగస్వాములు కావాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, ఇతరులు అక్షరాస్యత ఉద్యమ ప్రతిజ్ఞ చేశారు. జిల్లాలో నిరక్షరాస్యులను గుర్తించి, వారికి అక్షరాస్యత అందించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్. చంద్రకళ, ఐసీడీఎస్ పి.డి ఎస్.కె రుక్సానా, వయోజన విద్యాశాఖ డి.డి జి.ప్రభాకర్, ఏ.డి. హాజీ బేగ్, సీడీఓ శ్రీకాంత్, హెచ్‌ఎం హనుమంతరావు, అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ జి.ప్రసాదరావు, ఎం.సింగయ్య, కళాశాల వైస్ ప్రిన్సిపాల్, అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.







## ఒకే ఒక్క రోల్.. ప్రియాంక కెరీర్ ను రీసెట్ చేస్తుందా?

టాలీవుడ్, కోలీవుడ్ లో మంచి క్రేజ్ తెచ్చుకున్న ప్రియాంక మోహన్.. గ్యాంగ్ లీడర్, డాక్టర్, డాన్, కెప్టెన్ మిల్లర్, సరిపోదా శనివారం వంటి సినిమాలతో గుర్తింపు తెచ్చుకున్నారు. హీరోయిన్ కెరీర్ లో కొన్ని సినిమాలు కేవలం హిట్స్ గా మిగిలిపోతాయి.. మరికొన్ని మాత్రం కెరీర్ మొత్తాన్నే మార్చేస్తాయి. ఇప్పుడు యంగ్ బ్యూటీ ప్రియాంక మోహన్ కు అలాంటి సినిమా అవసరమనే చర్చ జరుగుతోంది. వరుసగా పెద్ద హీరోల చిత్రాల్లో కనిపించిన తర్వాత.. ప్రస్తుతం ఆమె చేస్తున్న ప్రాజెక్టుల్లో పాత్రకు ఇస్తున్న ఇంపార్టెన్స్ ఆసక్తిని పెంచుతోంది. రాబోయే సినిమాల్లో ఏదైనా ఒక్క క్యారెక్టర్ క్లిక్ అయితే.. ప్రియాంక కెరీర్ రీసెట్ అయ్యే ఛాన్సులు కనిపిస్తున్నాయి. టాలీవుడ్, కోలీవుడ్ లో మంచి క్రేజ్ తెచ్చుకున్న ప్రియాంక మోహన్.. గ్యాంగ్ లీడర్, డాక్టర్, డాన్, కెప్టెన్ మిల్లర్, సరిపోదా శనివారం వంటి సినిమాలతో గుర్తింపు తెచ్చుకున్నారు. వరుస అవకాశాలతో ఒకానొక టైమ్ లో టాలీవుడ్, కోలీవుడ్ లో మంచి డిమాండ్ ఉన్న హీరోయిన్లలో ఒకరిగా



నిలిచారు. పవన్ కళ్యాణ్ నటించిన ఓజీలో కూడా ఆమె కీలక పాత్రలో కనిపించారు. ఆ సినిమా తర్వాత ఆమె నుంచి వచ్చే మూవీలపై అందరి ఫోకస్ పడింది. అయితే ఇప్పుడు ప్రియాంక ఎంచుకుంటున్న ప్రాజెక్టులు మాత్రం ఒకేలా ఉండటం లేదు. విభిన్న కథలు, కొత్త కాంబినేషన్లు, యాక్టింగ్ కు స్కోప్ ఉన్న రోల్స్ వైపు ఆమె అడుగులు వేస్తున్నట్లు కనిపిస్తోంది. ప్రస్తుతం ప్రియాంక మోహన్ చేతిలో కవిన్ తో ఓ సినిమా, మారి సెల్వరాజ్ దర్శకత్వంలో మంజనాత్తి ఉన్నాయి. వీటితో పాటు శింబు నటిస్తున్న అరసన్ లో కూడా ఆమె కీలక పాత్రలో కనిపించనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఆ సినిమాల్లో ఏదైనా స్ట్రాంగ్ రోల్ దక్కితే.. ఆమె కెరీర్ కు కొత్త ఊపు రావచ్చు. ముఖ్యంగా మారి సెల్వరాజ్ సినిమాల్లో కథ, పాత్రలకు స్పెషల్ ఇంపార్టెన్స్ ఉంటుంది. అందుకే మంజనాత్తి ప్రియాంకకు హీరోయిన్ గా కొత్త యాంగిల్ ను చూపించే అవకాశం ఉందనే అంచనాలు ఉన్నాయి. అలాగే అరసన్ కూడా ఆమెకు మరో కీలక అవకాశం కావచ్చు. శింబు లీడ్ రోల్ లో తెరకెక్కుతున్న ఆ ప్రాజెక్టుపై ఇప్పటికే అంచనాలు ఉన్నాయి. ఇందులో ప్రియాంక రోల్ ఎలా ఉంటుంది? ఆమెకు ఎలాంటి క్యారెక్టర్ ఇచ్చారు? అన్నది ఆసక్తికరంగా మారింది. ఇప్పటివరకు ప్రియాంకను ఎక్కువగా గ్లామర్, కమర్షియల్ హీరోయిన్ గా చూసిన ప్రేక్షకులకు.. ఇకపై ఆమె యాక్టింగ్ లో మరో యాంగిల్ కనిపించే అవకాశం ఉంది. అదే జరిగితే ఆమె కెరీర్ కు అది పెద్ద ప్లస్ అవుతుంది. హీరోయిన్ కెరీర్‌లో ఒక దశలో వేగం తగ్గడం సహజమే. కానీ ఆ దశ నుంచి బయటపడేందుకు సరైన కథ, సరైన పాత్ర దొరకడం చాలా ముఖ్యం. ప్రియాంక విషయంలోనూ ఇప్పుడు అదే కీలకం! ఒక్క మంచి సినిమా.. ఒక్క గుర్తుండిపోయే పాత్ర.. ఇవి రెండూ కలిసి వస్తే ప్రియాంక కెరీర్ మళ్లీ స్పీడ్ అందుకోవచ్చు. స్టార్ హీరోతో సినిమా చేయడం కంటే.. ప్రేక్షకులు తన పాత్ర గురించి మాట్లాడుకునేలా చేయగలిగితే ఆమెకు మరోసారి టాప్ లీగ్ లోకి వచ్చే అవకాశం ఉంటుంది. అందుకే ఇప్పుడు ప్రియాంకకు అసలు పరీక్ష సినిమాల కౌంట్ లో లేదు. ఎంతటి స్ట్రాంగ్ రోల్ లో కనిపిస్తారన్నదే కీలకం. రాబోయే సినిమాల్లో ఆమె సెలెక్ట్ చేసుకున్న రోల్స్ క్లిక్ అయితే.. కెరీర్ గ్రాఫ్ మారే అవకాశం లేకపోలేదు.

## ట్రెండీ టాక్: స్టార్ల నోటి దురద ఫలితం- కోట్లాది రూపాయల మూల్యం!

సోషల్ మీడియా యుగంలో సెలబ్రిటీల ఒక చిన్న వ్యాఖ్యతో లేదా వీడియాలో నెగెటివ్ పోస్ట్ తో ప్రఖ్యాత సంస్థల వ్యాపారాలను, వాటి బ్రాండ్ ఇమేజ్‌ను తీవ్రంగా దెబ్బతీస్తోంది.సోషల్ మీడియా యుగంలో సెలబ్రిటీల ఒక చిన్న వ్యాఖ్యతో లేదా వీడియాలో నెగెటివ్ పోస్ట్ తో ప్రఖ్యాత సంస్థల వ్యాపారాలను, వాటి బ్రాండ్ ఇమేజ్‌ను తీవ్రంగా దెబ్బతీస్తోంది. ఫలితంగా సంస్థలు సైతం ఏమాత్రం వెనక్కి తగ్గకుండా సదరు స్టార్లపై కోట్లాది రూపాయల నష్టపరిహారం కోరుతూ రివర్స్‌లో డిఫమేషన్ కేసులు ఫైల్ చేస్తున్నాయి. తాజాగా బాలీవుడ్ నటి నోరా ఫతేహిపై ఒక ప్రైవేట్ ఏవియేషన్ కంపెనీ కేసు నమోదు చేయగా.. గతంలోనూ పలువురు ప్రఖ్యాత సెలబ్రిటీలు బ్రాండ్లు.. వ్యాపార సంస్థల చేతిలో చట్టపరమైన చిక్కుల్లో పడ్డారు. నోరా ఫతేహి – ప్రయివేట్ ఏవియేషన్ కంపెనీ దావా: బాలీవుడ్ నటి, డాన్సర్ నోరా ఫతేహి ఇటీవల ముంబై-జైపూర్



ప్రయాణంలో తాను ప్రయాణించిన చార్టర్డ్ విమానాన్ని ఉద్దేశించి సోషల్ మీడియాలో విమర్శలు చేశారు. ఆ విమానాన్ని -టాయ్ కార్-, -లేగో ప్లేన్- (టాయ్ విమానం) అంటూ అభివర్ణిస్తూ ఇన్‌స్టాగ్రామ్‌లో వీడియోలు పోస్ట్ చేశారు. కోట్లాది మంది ఫాలోవర్లు ఉన్న నోరా వ్యాఖ్యల వల్ల తమ కంపెనీ బుకింగ్స్ 15-20 శాతం పడిపోయాయని.. వ్యాపార ప్రతిష్ట తీవ్రంగా దెబ్బతిందని ఆరోపిస్తూ సదరు ఏవియేషన్ కంపెనీ గాంధీనగర్ కోర్టులో 3 కోట్ల సివిల్ డిఫమేషన్ దావా వేసింది. వీడియోలు వెంటనే డిలీట్ చేసి.. బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసింది. కిమ్ కర్దాషియాన్ – ఫ్యాషన్ డిజైన్ కాపీరైట్ వివాదం: అంతర్జాతీయ పాప్ ఐకాన్, రియాలిటీ స్టార్ కిమ్ కర్దాషియాన్ ఫ్యాషన్ బ్రాండ్ -మిస్‌గైడెడ్- తన అవుట్‌ఫిట్ డిజైన్లను కాపీ కొట్టి అమ్మేస్తోందని.. తన పేరును అక్రమంగా వాడుకుంటోందని సోషల్ మీడియాలో చేసిన వ్యాఖ్యలు, ఆపై కోర్టు వ్యాజ్యం తీవ్ర చర్చనీయాంశమైంది. కిమ్ వ్యాఖ్యలు తమ బ్రాండ్ వ్యాపారాన్ని దెబ్బతీశాయని సదరు బ్రాండ్ వాదించినా అంతిమంగా కోర్టు కిమ్‌కు అనుకూలంగా తీర్పు ఇచ్చి... సదరు ఫ్యాషన్ బ్రాండ్‌కు 2.7 మిలియన్ల డాలర్ల నష్టపరిహారం విధించింది.హాలీవుడ్ ర్యాపర్ కాన్యే వెస్ట్ ప్రసిద్ధ బ్రాండ్ అడిడాస్.. ఇతర బ్రాండ్లను ఉద్దేశించి.. సంస్థల నిర్వహణపై బహిరంగంగా వివాదాస్పద , అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఫలితంగా అడిడాస్ కంపెనీ ఆయనతో ఉన్న బిలియన్ డాలర్ల స్నీకర్ డీల్‌ను రద్దు చేసుకోవడమే కాకుండా.. బ్రాండ్ ఇమేజ్‌కు చేకూర్చిన నష్టానికి భారీ స్థాయిలో చట్టపరమైన నష్టపరిహార ప్రక్రియను ప్రారంభించింది.

## పార్ట్ టైమ్ సేవింగ్స్.. రూ.100 కోట్ల సినిమా!

21 ఏళ్ల వయసులో మూడేళ్ల పాటు పార్ట్ టైమ్ ఉద్యోగాలు చేసి దాచుకున్న డబ్బంతా ఒక సినిమాపై పెట్టడం చిన్న నిర్ణయం కాదు. 21 ఏళ్ల వయసులో మూడేళ్ల పాటు పార్ట్ టైమ్ ఉద్యోగాలు చేసి దాచుకున్న డబ్బంతా ఒక సినిమాపై పెట్టడం చిన్న నిర్ణయం కాదు. అనుప్రియా నాగర్ మాత్రం అదే చేసింది. యూకేలో చదువుకుంటూ సంపాదించిన తన సేవింగ్స్‌ను హనుమాన్ అంష్ కోసం పెట్టింది. సినిమా నిర్మాణంలో అనుప్రియతో పాటు మరికొందరు నిర్మాతలు కూడా ఉన్నారు. ఇప్పుడు రూ.2 కోట్ల బడ్జెట్‌తో రూపొందిన ఈ సినిమా ఇండియాలో రూ.100 కోట్ల మార్క్ దాటింది. అసలు అనుప్రియకు సినిమా ఆలోచన కూడా విచిత్రంగానే వచ్చింది. యూనివర్సిటీ ఆఫ్ బాత్‌లో ఎకనామిక్స్ చదువుతున్నప్పుడు స్టీవ్ జాబ్స్‌పై ఒక అసైన్‌మెంట్ చేసింది. అప్పుడే ఆయనకు నీమ్ కరోలి బాబాతో ఉన్న ఆధ్యాత్మిక కనెక్షన్ గురించి తెలిసింది. అక్కడి నుంచి నీమ్ కరోలి బాబా గురించి చదవడం మొదలుపెట్టి, చివరకు అదే విషయాన్ని సినిమా వరకు తీసుకొచ్చింది. బాలకృష్ణ కొత్త అవతారంపై రావీలో రచ్చ రచ్చ చదువు పూర్తయ్యాక అనుప్రియకు జ్యూరిచ్‌లో ఉద్యోగం కూడా వచ్చింది. కానీ 2025లో ఇండియాకు తిరిగొచ్చి హనుమాన్ అంష్ నిర్మాణంలో భాగమైంది. అప్పటివరకు ఆమెకు సినిమా నిర్మాణంలో అనుభవం లేదు. అయినా యూకేలో మూడేళ్లు పార్ట్ టైమ్ పనులు చేసి



దాచుకున్న సేవింగ్స్ మొత్తం ఈ ప్రాజెక్ట్‌లో పెట్టినట్టు అనుప్రియ స్వయంగా చెప్పింది. విశాల్ చతుర్వేది దర్శకత్వంలో నీమ్ కరోలి బాబా జీవితం ఆధారంగా హనుమాన్ అంష్ తెరకెక్కింది. మొదట సినిమా ప్రయాణం అంత ఈజీగా సాగలేదు. విడుదల తర్వాత ఒక దశలో స్క్రీన్స్ భారీగా తగ్గిపోయాయి. అక్కడి నుంచి మౌత్ టాక్ తో పరిస్థితి మారింది. మళ్లీ స్క్రీన్స్ పెరుగుతూ వెళ్లాయి. ఐదో వారానికి వచ్చేసరికి ఇండియా కలెక్షన్స్ రూ.100 కోట్లను దాటాయి. ప్రస్తుతం రూ.120 కోట్లకు పైగా నెట్ వచ్చినట్టు బాక్సాఫీస్ రిపోర్ట్స్ చెబుతున్నాయి. అనుప్రియ మాత్రం తనకు కలెక్షన్స్ కంటే నీమ్ కరోలి బాబా గురించి యువత తెలుసుకోవడమే ముఖ్యమని చెబుతోంది. విదేశీయుల ద్వారా ఆయన గురించి మొదట తెలుసుకోవాల్సి రావడం తనకు బాధగా అనిపించిందని కూడా చెప్పింది. అందుకే ముఖ్యంగా యువతకు ఆయన కథ చేరాలనే ఉద్దేశంతో సినిమా చేసినట్టు తెలిపింది. హనుమాన్ అంష్‌కు ఇప్పుడు సీక్వెల్ కూడా రాబోతోంది. అయితే మొదటి సినిమా హిట్ అయిందని ఈసారి బడ్జెట్‌ను భారీగా పెంచే ఆలోచనలో లేరట. రూ.2 కోట్లలో చేసిన మొదటి సినిమాలో ఉన్న సింప్లిసిటీ, రా ఫీల్ అలాగే ఉండాలని అనుప్రియ చెబుతోంది. మొదటి సినిమా చివర్లోనే రెండో భాగానికి హింట్ ఇచ్చారు. ఇప్పుడు ఆ ప్లాన్‌ను ముందుకు తీసుకెళ్లేందుకు టీమ్ సిద్ధమవుతోంది.

## ‘రాకా’ కోసం అల్లు అర్జున్ రెమ్యూనరేషన్.. నిజంగా అంతా..?



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటిస్తున్న భారీ పాన్-ఇండియా చిత్రం ‘రాకా’ కోసం ప్రేక్షకులు ఎంత ఆసక్తిగా ఎదురుచూస్తున్నారో అందరికీ తెలిసిందే. ఈ సినిమాను దర్శకుడు అట్లీ డైరెక్ట్ చేస్తుండటంతో ఈ సినిమాపై అంచనాలు అమాంతం పెరిగిపోయాయి. ఇక ఈ సినిమాకు సంబంధించి ఇప్పుడు ఓ కొత్త వార్త సినీ సర్కిల్స్‌లో చక్కర్లు కొడుతోంది.ఈ సినిమా కోసం బన్నీ తీసుకోబోయే రెమ్యునరేషన్ విషయంలో ‘పుష్ప’ చిత్ర ఫార్ములాను ఫాలో అవుతున్నాడట. ‘పుష్ప 1’, ‘పుష్ప 2’ చిత్రాల హ్యూజ్ సక్సెస్‌తో తన మార్కెట్ స్టామినాను పదింతలు పెంచుకున్న బన్నీ, పుష్ప 2కి లాభాల్లో వాటా రూపంలో దాదాపు రూ.130 కోట్ల వరకు అందుకున్నట్లు సమాచారం. ఇప్పుడు అదే వ్యూహాన్ని ‘రాకా’ సినిమాకు కూడా వర్తింపజేస్తూ, ఈ చిత్రం యొక్క మొత్తం బిజినెస్‌లో 33 శాతం వాటాను ఒప్పందంగా చేసుకున్నట్లు ట్రేడ్ వర్గాల్లో వార్తలు వినిపిస్తున్నాయి. ‘రాకా’పై భారీ అంచనాల దృష్ట్యా ఈ వాటా విలువ దాదాపు రూ.300 కోట్ల వరకు ఉండవచ్చని లెక్కగడుతున్నారు. అదే నిజమైతే, సౌత్ ఇండియాలోనే అత్యధిక పారితోషికం అందుకునే నటుడిగా అల్లు అర్జున్ సరికొత్త చరిత్ర సృష్టించడం ఖాయంగా కనిపిస్తుంది.

## ‘వారణాసి’ అసలు బలం అదే అంటున్న రాజమౌళి..!




దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి, సూపర్ స్టార్ మహేష్ బాబు కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ ‘వారణాసి’ కోసం ప్రేక్షకులు ఏ రేంజ్‌లో వెయిట్ చేస్తున్నారో అందరికీ తెలిసిందే. ఈ సినిమాను పౌరాణిక అంశాలు, టైమ్ ట్రావెల్, అంతర్జాతీయ విజువల్స్, విపరీతమైన అడ్వెంచర్ కాన్సెప్ట్‌తో తెరకెక్కుతున్నప్పటికీ, ఈ కథకు అసలైన సోల్ తండ్రీ కొడుకుల మధ్య ఉండే బలమైన ఎమోషనల్ బాండ్ అని రాజమౌళి వెల్లడించారు.ఇందులో మహేష్ బాబు ‘రుద్ర’ అనే పవర్‌ఫుల్ పాత్రలో కనిపిస్తుండగా, ఆయన తండ్రిగా ప్రముఖ నటుడు ప్రకాష్ రాజ్ నటిస్తున్నాడట. కథ ఎంతటి భారీ స్థాయిలో విభిన్న కాలాలు, ప్రపంచాల మీదుగా సాగినప్పటికీ, ఈ ఎమోషనల్ బాండింగ్ సినిమాను నడిపించే మెయిన్ పాయింట్‌గా నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ చిత్రం కేవలం ఒక సాదాసీదా అడ్వెంచర్ థ్రిల్లర్ మాత్రమే కాకుండా, రామాయణ ఆధారిత పౌరాణిక ఘట్టాలతో పాటు ఫాంటసీ అంశాల మేళవింపుగా రూపుదిద్దుకుంటోంది.ఇందులో మహేష్ బాబు ‘శ్రీరాముడి’ పాత్రలో కనిపించే కీలక ఘట్టం ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. ప్రియాంక చోప్రా హీరోయిన్‌గా, పృథ్వీరాజ్ సుకుమారన్ విలన్ పాత్రలో నటిస్తున్న ఈ బిగ్ ప్రాజెక్ట్ 2027, ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా విడుదలయ్యేందుకు సిద్ధమవుతోంది.

## యాక్షన్‌లో ఇరుక్కున్న కార్తికి.. మళ్లీ లవర్ బాయ్ రూట్!

ఆ తర్వాత కార్తి కెరీర్‌లో జోనర్లు మారుతూ వచ్చాయి. ఖాకీలో పోలీస్ ఆఫీసర్‌గా, ఖైదీలో జైలు నుంచి బయటకు వచ్చిన వ్యక్తిగా, సర్దార్‌లో స్పైగా కనిపించాడు. కార్తి పేరు వినగానే ఇప్పుడు యాక్షన్ సినిమాలే ఎక్కువగా గుర్తుకొస్తున్నాయి. ఖాకీ, ఖైదీ, సర్దార్ తర్వాత ఇప్పుడు సర్దార్ 2తో కూడా అదే జోన్‌లో వస్తున్నాడు. అయితే ఆయన తర్వాతి తెలుగు సినిమా మాత్రం పూర్తిగా మరో రూట్లో వెళ్లబోతోంది. ఆవారాలో తెలుగు ప్రేక్షకులు చూసిన కార్తిని మళ్లీ గుర్తు చేస్తామని నిర్మాత నాగవంశీ ఇటీవల సర్దార్ 2 ఈవెంట్ లో చెప్పాడు. తెలుగులో కార్తికి మంచి గుర్తింపు



తెచ్చిన సినిమాల్లో ఆవారాకు ప్రత్యేకమైన స్థానం ఉంది. తమన్నాతో కలిసి చేసిన ఆ రోడ్ లవ్ స్టోరీ, యువన్ శంకర్ రాజా పాటలు, కార్తి లుక్ అప్పట్లో యూత్‌కు బాగా చేరాయి. తమిళంలో పైయ్యాగా వచ్చిన ఈ సినిమా తెలుగులోనూ మంచి ఆదరణ పొందింది. కార్తిని యాక్షన్ హీరోగా కాకుండా చాలా క్యాజువల్‌గా, ప్రేమలో పడిన యువకుడిగా చూసిన సినిమా అది. ఆ తర్వాత కార్తి కెరీర్‌లో జోనర్లు మారుతూ వచ్చాయి. ఖాకీలో పోలీస్ ఆఫీసర్‌గా, ఖైదీలో జైలు నుంచి బయటకు వచ్చిన వ్యక్తిగా, సర్దార్‌లో స్పైగా కనిపించాడు. ఈ సినిమాలు తెలుగులో కూడా మంచి గుర్తింపు తెచ్చాయి. మధ్యలో వేరే కథలు చేసినా, ఇటీవలి కాలంలో కార్తి పేరు చెప్పగానే యాక్షన్, సీరియస్ పాత్రలే ముందుగా గుర్తొచ్చే పరిస్థితి వచ్చింది. అందుకే నాగవంశీ ఆవారా పేరును ప్రత్యేకంగా తీసుకురావడం ఇక్కడ ఇంట్రెస్టింగ్. అప్పట్లో తెలుగు ప్రేక్షకులు ఇష్టపడిన స్టైలిష్ కార్తిని మళ్లీ చూపిస్తామని ఆయన చెప్పారు. అయితే అప్పటి కార్తిని అలాగే కాపీ చేయడం ఇప్పుడు సాధ్యం కాదు. కార్తి వయసు, కెరీర్, ఇమేజ్ అన్నీ మారాయి. కాబట్టి ఇప్పుడు ఆయనకు సరిపోయే లవర్ బాయ్ పాత్రను కొత్తగా డిజైన్ చేయాల్సి ఉంటుంది. ఈ సినిమాను మ్యాడ్, మ్యాడ్ స్క్వేర్ దర్శకుడు కళ్యాణ్ శంకర్ తెరకెక్కించబోతున్నాడు. కార్తిని లవర్ బాయ్‌గా చూపించడంతో పాటు చిన్న సూపర్ హీరో ఎలిమెంట్ కూడా ఉంటుందని నాగవంశీ చెప్పాడు. అంటే ఇది రెగ్యులర్ ప్రేమకథగా ఉండబోదు. యూత్ కామెడీతో పేరు తెచ్చుకున్న కళ్యాణ్ శంకర్ ఇప్పుడు కార్తి కోసం రొమాన్స్, కామెడీ, ఫాంటసీని ఒకే కథలో కలపబోతున్నాడు. ఆవారా వచ్చినప్పుడు కార్తి కెరీర్ మొదటి దశలో ఉన్నాడు. ఇప్పుడు ఆయనకు యాక్షన్ హీరోగా, నటుడిగా వేరే గుర్తింపు ఉంది. ఈ మధ్య ఎక్కువగా సీరియస్ పాత్రల్లో చూసిన కార్తిని మళ్లీ సరదాగా, స్టైలిష్‌గా చూపించే అవకాశం ఈ సినిమాతో దొరుకుతోంది. పైగా చిన్న సూపర్ హీరో టచ్ కూడా ఉంటుందని ముందే చెప్పేశారు కాబట్టి, కళ్యాణ్ శంకర్ కార్తి కోసం ఎలాంటి క్యారెక్టర్ ను డిజైన్ చేస్తాడో చూడాలి.

Edited, Printed, Published and Owned by Bavanari Ravi kumar. Printed at M/s Manikanta Enterprises, H.No.4-207/12, Balaji Enclave, Jillelguda Village, Saroornagar Mandal, Dist.Rangareddi, Telangana State.
Published at H.No.4-207/12, Balaji Enclave, Jillelguda Village, Saroornagar Mandal, Dist.Rangareddi, Telangana State. Editor: Bavanari Ravi Kumar. RNI No.TELTEL/2014/55197